పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 182 గురువారం 16-4-2026 పేజీలు 12 వేల 5/-

# మంగ్లీ ఆటలు ఇక బంద్..!

## వివాదాస్పద సింగర్ మంగ్లిపై అక్రమ వసూళ్ల కేసు నమోదు..!

- కులం కార్డ్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా.?
- నోరెత్తని పొలిటికల్ సన్నాసులు.!
- బాధితులకు న్యాయం జరిగేది ఎప్పుడు.?
- వారం రోజుల్లో తేల్చండి
- తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల జేపీసీ అల్టిమేటం

**స్టేట్ బ్యూరో హైద్రాబాద్ మీడియా టుడే**
సెలబ్రిటీ హోదా రాగానే ఏదో ఒక స్కాంలో ఇరుక్కోవటం ఇటీవల పరిపాటిగా మారింది. తాజాగా వివాదాల సుడిగుండంలో సింగర్ మంగ్లీ ఇరుక్కుంది. రూ. 10 కోట్ల మోసం కేసు.! తెలుగునాట జానపద గీతాలతో గుర్తింపు తెచ్చుకున్న గాయని మంగ్లీ పేరు ప్రస్తుతం వార్తల్లో మారుమోగుతోంది. అయితే ఈసారి అది పాటల వల్ల కాదు, ఆమె చుట్టూ ముసురుకున్న వరుస వివాదాలు, క్రిమినల్ కేసుల వల్ల. తాజాగా కోట్లాది రూపాయల అక్రమ వసూళ్ల ఆరోపణలు ఆమె ఇమేజ్‌ను మరింత డ్యామేజ్ చేస్తున్నాయి.

**ఏమిటీ పంజాగుట్ట కేసు.?:**
మైక్రో ఫైనాన్స్ పేరుతో సుమారు రూ. 10 కోట్ల మేర మోసం చేశారంటూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగ్లీ, ఆమె సోదరుడు శివతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదైంది. దీనికి సంబంధించిన కీలక అంశాలు ఇవే:
మోసం తీరు...: పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి, దాదాపు 100 మంది బాధితుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**న్యాయవాదిపై బెదిరింపులు**
లాభాలు రాకపోవడంతో బాధితులు న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు. ఈ క్రమంలో మంగ్లీ, ఆమె సోదరుడు శివ తనకు ఫోన్ చేసి ప్రాణహాని కలిగించేలా బెదిరించారని ఆ న్యాయవాది పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**సెక్షన్లు..:**
పంజాగుట్ట పోలీసులు మంగ్లీని ఏ5 (ఐదవ నిందితురాలు) గా పేర్కొంటూ, బీఎన్ఎస్ సెక్షన్ 351 (2), 352 కింద కేసులు నమోదు చేశారు. రోడ్డు ప్రమాదం చేయించి చంపుతామని బెదిరించినట్లు ఫిర్యాదులో ఉండటం గమనార్హం.

**దర్శకుడి పేరు..:**
ఈ వివాదంలో టాలీవుడ్ దర్శకుడు వేణు ఉడుగుల పేరు కూడా వినిపించడం సంచలనంగా మారింది.
వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా.. మంగ్లీకి వివాదాలు కొత్తేమీ కాదు.. గతంలో కూడా ఆమె అనేక సందర్భాల్లో విమర్శల పాలైంది.

**అశ్లీల గీతాల వివాదం...:**
ఇటీవల 'కేడీ: ది డెవిల్' సినిమాలోని"సర్కే చునర్ తేరీ"అనే పాటలో పదజాలం అత్యంత వెగటుగా, అభ్యంతరకరంగా ఉందనే విమర్శలు వచ్చాయి. దీనిపై నేషనల్ ఉమెన్ కమిషన్ వద్ద ఇప్పటికీ విచారణ కొనసాగుతోంది. విమర్శలు తీవ్రమవ్వడంతో ఆమె క్షమాపణలు కూడా చెప్పింది. తప్పులు, సారీలు అలవాటే.!
మొయినాబాద్ ఫాం హౌస్ కేసులో మంగ్లీ పుట్టినరోజు వేడుకల రాద్ధాంతం తెలిసిందే.!

**భక్తి పాటల వివాదం..:** గతంలో బోనాల పాటల విషయంలోనూ కొన్ని పదప్రయోగాలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయనే ఆరోపణలు ఎదుర్కొన్నది.

**నెగెటివ్ వైబ్స్..:**
వెళ్ళిన ప్రతిచోటా ఏదో ఒక వివాదం ఆమెను వెన్నాడుతూ ఉండటంతో,




సోషల్ మీడియాలో ఆమెపై తీవ్రమైన ప్రతికూలత (Negative Vibe) వ్యక్తమవుతోంది.
ముగింపు .. ఒక సామాన్య జానపద గాయనిగా కెరీర్ ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగిన మంగ్లీ... ఇప్పుడు క్రిమినల్ కేసుల్లో చిక్కుకోవడం చర్చనీయాంశమైంది. అక్రమ వసూళ్లు, ప్రాణ బెదిరింపుల వంటి తీవ్రమైన ఆరోపణలు ఆమె భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడేశాయి. తనపై వస్తున్న వార్తలను ఆమె టీమ్ ఖండిస్తున్నప్పటికీ, చట్టపరమైన విచారణలో నిజానిజాలు తేలాల్సి ఉంది.

### కులం కార్డ్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా.?

మంగ్లీ ఎప్పుడైనా.? ఎక్కడైనా.? సమస్యల్లో ఇరుక్కోగానే తాను 'ఎస్టీ' కార్డ్ తీయడం ఒక ప్యాషన్ గా మారింది. అవసరం మేరకు తాను 'మీడియా ఫ్యామిలీ' అంటూ చెప్పుకొస్తోంది. ఇప్పుడు తాను మీడియా కాదు. జస్ట్ ఒక సెలబ్రిటీ మాత్రమే.! ఇప్పుడు జరుగుతున్న రాద్ధాంతంలో కూడా అధిక సంఖ్యాకులు బిసి, ఎస్సీ, ఎస్టీ తాలూకాకు చెందిన వారే.!

**నోరెత్తని పొలిటికల్ సన్నాసులు.!:**
ఈ మొత్తం వ్యవహారంలో పొలిటికల్ వేషధారులు ఎందుకు నోరు మెదపటం లేదు.? సామాన్యుల విషయంలో హంగామా చేసే వారు (ఎయిర్ పోర్ట్ లో జర్నలిస్టుల అరెస్టు కేసు ఏమైంది పోలీస్ బాస్.!) ఇప్పుడు బాధితులకు చేసే న్యాయం చేసే దిశలో చేస్తున్న ప్రయత్నాలు ఏవి.? ఇక మంగ్లీ ఒక కేంద్ర మంత్రి, మరొక రాజకీయ నాయకుడు 'తెర' వెనుక ఉండి నాటకమాడుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా టిఆర్పీ రేటింగ్ ల కోసం కొన్ని టి.వి.ఛానళ్ళు తనపై ఆరోపణలు చేస్తున్నట్లు మంగ్లీ చేసిన అసంబద్ధ ఆరోపణపలపై సికింద్రాబాద్ కోర్టుకు చెందిన ఒక న్యాయవాది పరువునష్టం దావా వేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

### వారం రోజుల్లోగా తేల్చండి

#### తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల జేపీసీ అల్టిమేటం


గత వారం రోజులుగా జరుగుతున్న మొత్తం వ్యవహారంలో బాధితుల తరఫున మాట్లాడేవారు కరువయ్యారని, బాధితులు ఎవరూ అధైర్య పడవద్దని, నిందితులకు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకులను, పోలీసులను ఎవరినీ విడిచిపెట్టే ప్రసక్తి లేదని, వారి కోసం పోరాడుతున్న న్యాయవాదిపై జరుగుతున్న సంఘటనలను పరిశీలించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల జేఏసీ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. వారం రోజుల్లోగా మంగ్లీ విషయం తేల్చాలని, లేకుంటే బాధితుల తరపున తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల జేఏసీ నేరుగా రంగంలోకి దిగి అంచెలంచెలుగా పోరాటం చేస్తామని సంఘ గౌరవ సలహాదారు పాశం యాదగిరి, అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు కే. కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావులు హెచ్చరించారు.

# 'సగం' పెరగనున్న స్థాన బలం!

## అసెంబ్లీతోపాటు ఎంపీ స్థానాలూ 50 శాతం పెంపు

## చంద్రబాబుకు స్పష్టం చేసిన కేంద్ర మంత్రులు!..

## పవన్, మాధవ్‌లతో సుదీర్ఘ చర్చ



**అమరావతి,ఏప్రిల్ 15 మీడియా టుడే**
అసెంబ్లీ స్థానాలు మాత్రమే కాదు... లోక్‌సభ నియోజకవర్గాలూ 50 శాతం పెరగనున్నాయి. దీనిపై ఇప్పటిదాకా ఉన్న సందేహాలు, అస్పష్టతకు కేంద్ర వర్గాలు తెరదించాయి. బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జనసేన అధిపతి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో సుమారు రెండున్నర గంటలపాటు సమావేశమయ్యారు. అసెంబ్లీ స్థానాలను గుండుగుత్తగా 50 శాతం పెంచుతారనే స్పష్టత ఉన్నప్పటికీ... లోక్‌సభ స్థానాల విషయంలో సందేహాలున్నాయని, 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటే మనకు నష్టం జరిగే అవకాశముందనే అంశంపై చర్చ జరిగింది. దక్షిణాది రాష్ట్రాల్లో నెలకొన్న ఆందోళనలూ ప్రస్తావనకు వచ్చాయి. దీంతో చంద్రబాబు... 'శషభిషలు ఎందుకు!? ఇప్పుడే స్పష్టత తీసుకుందాం' అని తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు, కేంద్ర న్యాయ శాఖమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌లతో ఫోన్‌లో మాట్లాడారు. లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచుతున్నట్లుగా బిల్లులో పొందుపరచకపోవడంతో నెలకొన్న సందిగ్ధత గురించి ప్రశ్నించారు. దీంతో... అన్ని వివరాలను బిల్లులో పొందుపరచలేమని, అన్ని రాష్ట్రాల్లో పార్లమెంటు సీట్లు 50 శాతం పెరుగుతాయని ఇద్దరు కేంద్ర మంత్రులు స్పష్టం చేసినట్లు తెలిసింది. సభలో చర్చ సందర్భంగా ఈ విషయాన్ని పార్లమెంటు వేదికగానే ప్రభుత్వం ప్రకటిస్తుందని పేర్కొన్నట్లు సమాచారం. అనంతరం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడుతో కూడా సీఎం ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర మంత్రుల నుంచి స్పష్టత తీసుకున్న అనంతరం నేతలు బిల్లుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

50శాతం నియోజకవర్గాల పెంపుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని, దీనిని రాజకీయంగా కలిసి కట్టుగా స్వాగతించాలని ముగ్గురు నేతలు నిర్ణయించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన తర్వాత చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా నేతలు చర్చించారు. జిల్లా, నియోజకవర్గాల స్థాయిలోనూ భారీ కార్యక్రమాలు చేపట్టి సోదరీమణులకు, ప్రధానికి ధన్యవాదాలు తెలపాలని నిర్ణయించారు. అసెంబ్లీలో ధమాకా... సాధారణంగా నియోజక వర్గాలను జనాభా ప్రాతిపదికనే ఏర్పాటు చేస్తుంటారు.

# యూపీకి 140.. తెలంగాణకు 25

## జనాభా ప్రాతిపదికనే పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయమే

## ప్రస్తుతం 543 సీట్లలో ఉన్న ప్రాతినిధ్యం కన్నా తక్కువ స్థానాలు

## 2011 జనాభా లెక్కల ప్రకారమే జరిపితే ఉత్తరాది రాష్ట్రాలకే ఎక్కువ లాభం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 మీడియా టుడే**
నియోజకవర్గాల పునర్విభజనకు జనాభా లెక్కలను ఆధారంగా చేసుకోబోమని.. అన్ని రాష్ట్రాలకూ గంపగుత్తగా 50 శాతం మేర సీట్లు పెంచుతామని కేంద్రం లీకులిచ్చినా.. పలువురు బీజేపీ నేతలు అదే మాట చెప్పినా.. ముసాయిదా బిల్లులో మాత్రం ఆ విషయం లేదు! 2011 జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన జరపనున్నట్టు పేర్కొన్నారు. ఆ లెక్క ప్రకారమే డీలిమిటేషన్ జరిపితే.. ఉత్తరాది రాష్ట్రాలు లాభపడతాయి. మరీ ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ అత్యధికంగా లాభపడుతుంది. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. ప్రస్తుతం పార్లమెంటులో ఉన్న 543 సీట్లకు గాను.. దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. ఉదాహరణకు.. తమిళనాడు రాష్ట్రానికి ప్రస్తుతం 39 సీట్లున్నాయి. 543 సీట్లకుగాను 39 సీట్లు అంటే.. 7.18 శాతం ప్రాతినిధ్యం. పెరగనున్న 850 సీట్లకు అదే 7.18 శాతం దామాషాలో సీట్లు రావాలంటే.. తమిళనాడులో లోక్‌సభ స్థానాల సంఖ్య 61 కావాలి. కానీ.. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిపితే తమిళనాడు సీట్ల సంఖ్య 51కి చేరుతుంది. అంటే.. 10 సీట్లు తక్కువ వస్తాయి. అందుకే స్టాలిన్ దీన్ని అంత తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అదే 50 శాతం మేర పెంచితే మాత్రం.. 59 సీట్లు వస్తాయి. అంటే.. ప్రస్తుత దామాషా ప్రకారం చూసుకుంటే 2 సీట్లు మాత్రమే తగ్గుతాయి. అప్పటికి కూడా నష్టమేగానీ.. జనాభా లెక్కల ప్రాతిపదికన డీలిమిటేషన్‌తో పోలిస్తే చాలా తక్కువ నష్టం. ఇక, తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఏపీకి ప్రస్తుత దామాషా ప్రకారమే సీట్లు పెరిగితే 39 స్థానాలు వస్తాయి. అదే 50 శాతం మేర పెంచితే 38 వస్తాయి. 2011 జనాభా లెక్కల ప్రకారమైతే 35 మాత్రమే వస్తాయి. తెలంగాణకు ప్రస్తుత దామాషా ప్రకారమైతే 27 సీట్లు రావాలి. కానీ.. 50 శాతం పెంపుతో 26 సీట్లు, అదే 2011 జనాభాలెక్కల ప్రకారమైతే 25 సీట్లే వస్తాయి. అంటే.. జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటే అది తెలుగు రాష్ట్రాలకు నష్టమే. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే.. దక్షిణాదిన మిగతా



అన్ని రాష్ట్రాల కన్నా కేరళం పరిస్థితి మరీ ఘోరంగా ఉంటుంది. ప్రస్తుత దామాషా ప్రకారం ఆ రాష్ట్ర స్థానాలు పెరగాలంటే.. 20 నుంచి 31 కావాలి. అదే 2011 జనాభా లెక్కల ప్రకారం పెంచితే కేవలం 23 సీట్లే వస్తాయి. అదే 50 శాతం పెంపు అయితే.. 30 సీట్లు వస్తాయి. ఇదే క్రమంలో.. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే ఒడిశా కూడా 4 సీట్ల మేర నష్టపోతుంది. అదే ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రం.. జనాభా లెక్కల ప్రకారం జరిగితేనే లాభం. ఉదాహరణకు.. యూపీకి 50 శాతం చొప్పున పెరిగితే 120 సీట్లే వస్తాయి. 2011 లెక్కల ప్రకారమైతే.. 140 వస్తాయి. ఉత్తరాదిన మిగతా రాష్ట్రాలదీ ఇదే పరిస్థితి. లోక్‌సభలో వివిధ రాష్ట్రాలకు ప్రస్తుతం ఉన్న ప్రాతినిధ్యం ప్రకారం పెంచాల్సిన సీట్లు.. 2011 జనాభా లెక్కల ప్రకారం పెరిగే సీట్లను బేరీజు వేస్తే బీమారు (ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్) రాష్ట్రాలు భారీగా లబ్ధి పొందుతాయని ప్రముఖ సామాజిక వేత్త యోగేంద్ర యాదవ్ విశ్లేషించారు. ఆయన లెక్కల ప్రకారం... జనాభా ప్రాతిపదికనే పునర్విభజన జరిగితే ఈ 4రాష్ట్రాలకూ ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న ప్రాతినిధ్యం కన్నా అధికంగా 35 సీట్లు పెరిగి ఉత్తరాది ప్రాబల్యం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో..దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు గరిష్టంగా 11, కేరళ 8, ఆంధ్రప్రదేశ్ 5, తెలంగాణ 3, కర్ణాటక 2 సీట్లు నష్టపోయే అవకాశం ఉందని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. ప్రస్తుత వాటా ప్రకారం సీట్ల పెరుగుదల లేకపోవడం వల్ల ఈ రాష్ట్రాలు 29 సీట్లు కోల్పోతాయన్నారు.

# కుల సమాఖ్యలకు చైర్మన్ల ఖరారు

## 17 కులాల అభివృద్ధికి సంబంధించిన కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు నియామకం

**హైదరాబాద్, ఏప్రిల్ 15**
బ్రాహ్మణ, కమ్మ, రజక తదితర 17 కులాల అభివృద్ధికి సంబంధించిన కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు చైర్మన్ల నియామకం ఖరారైంది. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్‌ల భేటీలో ఈ నియామకాలు ఖరారయ్యాయి. చైర్మన్లకు సంబంధించి రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదల కానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ నిర్మాణం, నామినేటెడ్ పదవులు, ఇతర అంశాలపైనా చర్చించేందుకు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డితో ఆయన నివాసంలో మీనాక్షీ నటరాజన్, మహేశ్‌గౌడ్ భేటీ అయ్యారు. దాదాపు నాలుగు గంటల పాటు



ఈ సమావేశం జరిగింది. పార్టీ నిర్మాణం, నామినేటెడ్ పదవుల అంశాలపైనా ఈ భేటీలో చర్చించారు. వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా ఉన్న వారి పనితీరునూ సమీక్షించారు. పనితీరు బాగాలేని వారిని, డీసీసీ అధ్యక్షులు.. ఇతర పదవుల్లో ఉన్నవారిని తొలగించి కొత్తవారిని నియమించాలన్నదానిపై సమీక్షించారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణంపైనా చర్చించారు. ముఖ్యంగా టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రచార కమిటీ చైర్మన్, కోశాధికారి తదితర నియామకాలపైన సమీక్షించారు. రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మహిళ వర్గాల నుంచి కార్యనిర్వాహక అధ్యక్షులను నియమించాల నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులతో పాటుగా ప్రచార కమిటీ చైర్మన్, కోశాధికారి, ఇతర పదవుల్లో నియామకాలకు సంబంధించి పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. ఆమోదం కోసం అధిష్ఠానానికి పంపాలని నిర్ణయించారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు, అందులో భాగంగా తెలంగాణకు అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి కార్యాచరణ తీసుకోవాలన్నదానిపైనా నేతలు చర్చించుకు న్నారు. ఇటీవలి కాలంలో పలువురు మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలపైనా రేవంత్‌రెడ్డి, మీనాక్షీ నటరాజన్‌లు సమీక్ష చేసినట్లు సమాచారం.

# మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 15 (మీడియా టుడే)**

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన మహిళా రిజర్వేషన్లు లో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం లో బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభలో 33% రిజర్వేషన్స్ కల్పించే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము కానీ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్స్ చట్టసభలలో లేకపోవడం వలన బీసీలు జనాభాకు తగ్గట్లుగా చట్టసభలలో లేకుండా పోతున్నారు. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లులో అయినా బీసీలకు సబ్ కోటా కల్పిస్తే ఎంతోమంది బీసీలు చట్టసభలలో అడుగుపెట్టే అవకాశం ఉంటుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల సానుకూలంగా ఆలోచన చేసి 33% మహిళా రిజర్వేషన్ల లో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించి బీసీలకు న్యాయం చేయాలని అన్నారు. దేశంలో, రాష్ట్రాలలో ప్రతి నియోజకవర్గాలలో బీసీ జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఇప్పటికీ దక్కకపోవడం బాధాకరం అని అన్నారు. దేశ జనాభాలో కానీ రాష్ట్ర జనాభాలో గాని అత్యధికంగా ఉన్నది బీసీలు కాబట్టి కేంద్ర ప్రభుత్వం బీసీలకు దక్కవలసినటువంటి రిజర్వేషన్లు బీసీలకు కేటాయించాలి లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేవెల్లి గంగాధర్, పట్టణ కన్వీనర్ ఉపేందర్, పట్టణ నాయకులు రమేష్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాల నివారణ

### - జిల్లా కలెక్టర్ అంకిత్ - విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్15(మీడియా టుడే):**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ -- అ లైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం పాత కొత్తగూడెం హనుమాన్ బస్తీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అంకిత్ ఘనంగా ప్రారంభించారు."రహదారుల భద్రత మన అందరి బాధ్యత" అనే నినాదంతో నిర్వహించిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధువులకు హెల్మెట్ ధరించడం, కార్లలో సీట్ బెల్ట్ వినియోగం వంటి అంశాలను గుర్తుచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ వినియోగం వంటి ప్రాథమిక నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.పాఠశాలల్లో రోడ్డు భద్రతపై పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహించాలని అధికారులకు




ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, వీటిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. "అరైవ్ -- అ లైవ్" కార్యక్రమం ద్వారా విస్తృత స్థాయిలో రహదారి భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, కోఆర్డినేటర్ నాగశేఖర శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు జావేద్ మృతి

### జావేద్ మృతి పట్ల మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి - నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాము





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దుర్మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని మంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం అవ్వాలి

### - ఎమ్మెల్యే జారె

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్15(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు.ముందుగా దమ్మపేట మండలం నల్లకుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులు వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.అనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు,అశ్వారావుపేట మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ ,వైస్ చైర్మన్



జూపల్లి రమేష్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఎంపీడీవో అప్పారావు,సీఐ నాగరాజు రెడ్డి,స్టేషన్ హౌస్ ఆఫీసర్ యయాతి రాజు తదితరులు పాల్గొన్నారు...

# కార్మికులకు మజ్జిగప్యాకెట్లు, టవళ్లు పంపిణీ



**మణుగూరు,ఏప్రిల్ 15 (మీడియా టుడే):**
సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ఎస్ఎంఎస్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, టవళ్లు పీఓ భాస్కర్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వేసవి దృష్యా కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొకుండా శ్రీ సాయి కన్స్ట్రక్షన్స్ జాబ్ వర్క్స్ కాంట్రాక్టర్లు శ్రీనివాస్, రాజమనోహర్ లు కార్మికులకు రక్షణ కల్పించే విధంగా ఎండ తీవ్రత వల్ల వచ్చే డీహైడ్రేషన్ ను తప్పించుకునేందుకు మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టవళ్లు అందజేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్లాంట్ సిబ్బంది సాంబశివరాజు, హరీశ్ తదితరులు ఉన్నారు.

## శాస్త్ర హై స్కూల్ లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం




**మిర్యాలగూడ, ఏప్రిల్ 15 (మీడియా టుడే):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు మిర్యాలగూడ ఒకటవ పట్టణ సీఐ నాగభూషణ రావు, ఎస్ఐ సైదిరెడ్డి ఆధ్వర్యంలో ఒకటవ పట్టణ పరిధిలో గల శాస్త్ర హై స్కూల్ నందు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు రోడ్డు భద్రత మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్, కరస్పాండెంట్ పాశం శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపల్ పాశం సింధురెడ్డి పాల్గొని రోడ్డు సేఫ్టీ నిబంధనలు, హెల్మెట్ ధరించటం, బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రత మీద అవగాహన కల్పిస్తూ మానవహారం ఏర్పాటు చేసారు.

## మాజీ వార్డ్ మెంబర్‌కు బిఆర్ఎస్ నాయకులు పరామర్శ

### మలిదశ ఉద్యమకారుడు గుగులోతు నీలా హేమ్లా నాయక్




**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 15)**
ఈరోజు గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామానికి చెందిన బానోతు చిలకమ్మ గారికి గర్భకోశ సర్జరీ చేయించుకున్నందున తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు నీలాహేమ్లా నాయక్ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది గ్రామంలో నిరుపేదలకు అభాగ్యులకు ఏ అవసరము వచ్చినా కూడా అందుబాటులో ఉంటామని ప్రభుత్వ పథకాలు అందించడంలో కూడా ముందువరుసులో ఉంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ మాజీ ఎంపీటీసీ వెంకట్రాశీ నాయక్ మాజీ నీటి సంఘం డైరెక్టర్ వెంకట్రాశీ నాయక్ బాలు నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయక్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ నాయక్ పులియా నాయక్ కాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో ప్రతిజ్ఞ మానవహారం



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 15 )**
మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిజ్ఞమానవహారంతో నిర్వహించారు, తాసిల్దార్ స్రవంతి,ఎస్సై నరేష్, ఎంపీడీవో సరోజ, ఎంఈఓ చత్రు నాయక్, ఏవో ప్రియతమ్ కుమార్, గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి శ్రీహరి మాట్లాడుతూ,?జాగ్రత్తగా వెహికల్స్ ను నడుపుతుక్షేమంగా గమ్యం చేరాలన్నారురహదారి నిబంధనలు పాటించడం ప్రాథమిక బాధ్యత అన్నారు? ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలి అని ముక్తకంఠంతో అన్నారు అతివేగం ప్రమాదకరం అని పరిమిత వేగం మించితే ఫైన్లు తప్పవని అని మద్యం సేవించి వాహనం నడపరాదుఇది మీకే కాకుండా ఇతరులకు కూడా ముప్పు.డ్రైవింగ్‌లో ఫోన్ వాడకండి ఏకాగ్రత దెబ్బతిని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిఆర్పి రాతికింది రామకృష్ణ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన కొండ లక్ష్మణ్

**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 15**






జగిత్యాల పట్టణానికి చెందిన ముక్క ప్రవీణ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని బిజెపి నేత, కే. ఎల్ గ్రూప్ చైర్మన్ కొండ లక్ష్మణ్ పరామర్శించారు.. ఆధైర్యపడవద్దని ఏదైనా సహాయం కావాలంటే అందుబాటులో ఉంటానని వారి కుటుంబ సభ్యులతో అన్నారు.. ఆయన వెంట దాస మహేష్ తదితరులు ఉన్నారు

# స్టేట్ ర్యాంకర్ నాగపావన్ని సన్మానించిన యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యులు

## స్టేట్ మూడో ర్యాంక్ సాధకురాలు నాగ పావని



**మీడియా టుడే మధిర:**
ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో స్టేట్ మూడో ర్యాంకు సాధించిన అంగిరేకుల నాగపావనని యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఎర్రుపాలెం గ్రామానికి చెందిన సీనియర్ ఈనాడు పత్రిక విలేకర్ అంగిరేకుల రామకృష్ణ కుమార్తె నాగపావని ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470/467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడోర్యాంక్ సాధించిన ప్రతిభాశ్యాలిని పలువురు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అందుకొని గ్రామానికి, మండలానికి, గురువులకి, కాలేజీకి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యులు మేకల రమేష్, వేల్పుల మోహంతు బాబు, బొబ్బిళ్ళ పాటి క్రిస్టఫర్ రాజవరపు శ్రీనివాసరావు అదేవిధంగా గ్రామ సర్పంచి నంద్రు అశ్విని ఉప సర్పంచి షాభాషా,వార్డు సభ్యులు రాజు,గోపి ,కొండలు, సుధాకర్, మోహన్ రావు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్యామ్ ఈ చిరు సత్కార్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సంభాషణ, ప్రభావంపై గీతంలో కార్యశాల

**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 15 :**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని విద్యా ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఏప్రిల్ 21న ఉదయం 9.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు 'సంభాషణ, ప్రభావం'పై ఒకరోజు స్వీయ నైపుణ్యాల పెంపుదల కార్యశాలను నిర్వహించనుంది. సీఏఐఏకు చెందిన మోసెస్ కొటికెల ప్రకారం, విద్యా వాతావరణాలలో ఒక కీలకమైన నాయకత్వ సామ ర్థ్యాన్ని, అంటే, ప్రభావితం చేయగల సామర్థ్యంతో కూడిన సమర్థవంతమైన సంభాషణను బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించినట్టు తెలిపారు. ఈ నైపుణ్యాలు విశ్వవిద్యాలయ నాయకులకు విభిన్న భాగస్వాములను ఏకం చేయడానికి, విశ్వాసాన్ని పెంపొందించడానికి, సంస్థాగత దృక్పథాన్ని సమన్వయ చర్యలుగా మార్చడానికి వీలు కల్పిస్తాయన్నారు. సంక్లిష్టమైన విద్యా వ్యవస్థలలో మార్పును తీసుకురావడానికి, విభేదాలను పరిష్కరించడానికి, సహకారాన్ని పెంపొందించడానికి, వ్యక్తులను ప్రేరేపించడానికి కూడా ఇవి చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయం యొక్క మేధోపరమైన గుర్తింపునకు బ్రాండ్ అంబాసిడర్లుగా నాయకులు పనిచేస్తారని గుర్తిస్తూ, అధ్యాపకులు, విద్యా నాయకులు తరగతి గదులు, సమావేశాలు, సహకారాలు, విద్యార్థుల కార్యక్రమాలలో సంస్థ ప్రాతినిధ్యాన్ని మెరుగుపరచడంపై ఈ కార్యశాల దృష్టి సారిస్తుందని తెలియజేశారు. ఈ కార్యశాలలో, ఉపన్యాసాలు, ప్రజెంటేషన్లు, విద్యాసంబంధ చర్చలను మరింత ఆసక్తికంగా, ప్రభావవంతంగా మార్చే లక్ష్యంతో 'అకడమిక్ ఇంపాక్ట్ కోసం కథలు చెప్పడం' అనే అంశంపై ఒక మాస్టర్ క్లాస్ ఉంటుందన్నారు. ఇందులో పాల్గొనేవారు జాతీయ, అంతర్జాతీయ విద్యా వేదికలలో సంస్థాగత బలాలను సమర్థవం తంగా వ్యక్తీకరించడం, ప్రదర్శించడం కూడా నేర్చుకుంటారని వివరించారు. దీనికి అదనంగా, ఈ కార్యక్రమం తరగతి గదిలో భాగస్వామ్యాన్ని పెంచడానికి, విషయ నైపుణ్యానికి అతీతంగా అభ్యాస అనుభవాలను



సుసంపన్నం చేయడానికి ఆచరణాత్మక వ్యూహాలను పరిచయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యశాలలో కోహెన్-బ్రాడ్ ఫోర్డ్ ప్రభావ నమూనాని అనువర్తించడం ఒక కీలక అంశంగా ఉంటుందన్నారు. ఇది విద్యాసంబంధిత కార్యక్రమాలలో సమన్వయం, విశ్వసనీయతను పెంపొందించడానికి, పాల్గొనేవారికి సానుభూతి పటాలు, ప్రభావ విలువలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సంస్థాగత సందర్భాలకు అనుగుణంగా చర్చలు, వాస్తవ జీవిత దృశ్యాలు, ఆత్మపరిశీలన వ్యాయామాలను మిళితం చేస్తూ, అత్యంత ముఖాముఖిగా ఉంటుందన్నారు. ఐటీ, తయారీ, బీఎఫ్ఎస్ఐ, ఫార్మాస్యూటికల్స్, జీసీసీలు, విద్యారంగంతో సహా పలు రంగాలలో 26 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న నాయకత్వం, ప్రవర్తనా సలహాదారు జూజర్ శుక్లా హస్తక్ ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా పాల్గొంటారని తెలిపారు. వ్యక్తులు, సంస్థలు తమ అత్యున్నత సామర్థ్యాన్ని గ్రహించేలా చేయడంలో బలమైన దృష్టితో, ఆమె ఆచరణాత్మక అంతర్దృష్టులు, ప్రతిబింబిత అభ్యాస పద్ధతుల యొక్క విశిష్టమైన సమ్మేళనాన్ని తీసుకొస్తారని వివరించారు.

# జాగ్రత్త,పెరుగుతున్న ఎండలు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 15 )**
ఈరోజు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి నరేష్ గారు వడదెబ్బ గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వడదెబ్బ లక్షణాలు,శరీర ఉష్ణోగ్రత ఎక్కువ అవ్వడం,తలనొప్పి,తల తిరగడం వాంతులు,అధిక చెమటలు లేదా చెమటలు లేకపోవడం ఈ లక్షణాలు ఉంటాయన్నారు. ఈలక్షణాలు ఉన్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. నివారణ చర్యలుగా ఎక్కువగా నీరు తాగాలన్నారు. మరియు నిమ్మరసం, మజ్జిగ త్రాగాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండటం మంచిది అన్నారు.ముఖ్యంగా



ప్రస్తుతం ఎండలు తీవ్రతరంగా ఉన్న దృష్ట్యా బయటి పనులను ఉదయం 12గంటల లోపు ముగించుకోవాలన్నారు అదేవిధంగా సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే బయటకు వెళ్లాలన్నారు. బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా గొడుగు టోపీ లేదా చేతి రూమాలను తలపై ఉంచుకోవాలన్నారు. పలుచని కాటన్ దుస్తులను ధరించాలన్నారు. గ్రామాలలో ఆశా కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. కావున ప్రజలందరూ ఎండలు తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# రహదారి భద్రతపై సిరిసిల్లలో ప్రతిజ్ఞ

## రవాణా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 15**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రవాణా శాఖ, పోలీస్ వారి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నేతన్న చౌరస్తా వద్ద వాహనదారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ బుధవారం చేయడం జరిగింది.జిల్లా రవాణా అధికారి లక్ష్మన్ మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచన్నారు. రోడ్డు పై ప్రయాణం చేసే సమయాల్లో చిన్న చిన్న తప్పిదాలు మనతో పాటు ఎదుటివారి కుటుంబాలు ఇబ్బంది పడతాయని తెలిపారు. ట్రాఫిక్ నింబంధనలు ఉన్నది అందరి రక్షణ కోసమే అని, ట్రాఫిక్ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, స్వీయ రక్షణార్థం హెల్మెట్ తప్పక ధరించాలని,వాహనాలు నడిపే సమయాల్లో మొబైల్ ఫోన్ వడాద్దని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వస్తున్నామని ప్రజలు వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ రవాణా శాఖ, పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.సురక్షితంగా చేసే ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత సూచనలు పాటించాలన్నారు. ప్రాణాలు అమూల్యమైనవని, ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా




స్వీకరించాలన్నారు.ఎవరికివారు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ తెలిపారు.కార్యక్రమంలో ఆర్ టీ ఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, డీఎస్పీ నాగేంద్ర చారి,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృథ్వీ రాజ్ వర్మ , ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన కేజీబీవీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 15 :**
ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం అభినందించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, జిల్లాలోని ప్రథమ సంవత్సరంలో సిరిసిల్ల కేజీబీవీ , బైపీసీలో కీర్తన 436/440, మర్రిపల్లి కేజీబీవీ ఎంపీసీలో బీ మమత 466/470, రుద్రంగి కేజీబీవీ ఎంపీసీలో జీ మమత 466/470 మార్కులు సాధించారు. తంగళ్లపల్లి కేజీబీవీ ఎంపీ హెచ్ డబ్ల్యూలో ఎల్ శృతికి490 /500, వేములవాడ కేజీబీవీ ఏఐఎంఎల్ లో అక్షిత 486/500, మర్రిపల్లి కేజీబీవీలో జీ శ్యామల ఎంపీసీలో 984/1000 మార్కులు సాధించిన సందర్భంగా ఆ విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకొని పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని ఆమె సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ, స్పెషల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టాంకామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉద్యోగావకాశాలు

## మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ మీడియా టుడే ,ఏప్రిల్ 17 2026:**
తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మంచిర్యాల నుండి తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్మనీలో ఏటా 5 లక్షల ఉద్యోగాలకు అవకాశం ఉందని, ప్రతి సంవత్సరం 90 వేల వీసాలు జారీ చేసేందుకు ఆ దేశం ముందుకు వచ్చిందని, రాష్ట్రంలో ఏటీసీల ద్వారా 25 వేల మంది యువతకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇస్తున్నామని అన్నారు.ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 4వేల కోట్లు ఖర్చు పెడుతోంది. టామ్ కామ్ ద్వారా నాలుగు నెలల్లో జర్మన్ లాంగ్వేజ్ నేర్పిస్తాంమని,ప్రైవేటు ఏజెన్సీల మాటలు నమ్మి మోసపోవద్దని,విదేశాల్లో భారతీయ యువతకు విస్తృతమైన అవకాశాలున్నాయి తెలిపారు.ఇండియా నుంచి వచ్చేవారు అక్కడి చట్టాలను గౌరవిస్తూ కష్టపడి పనిచేస్తారని పేరు ఉందని, నెలకు రెండు లక్షలకు పైగా వేతనాలు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చిందని, ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ,స్థానిక నిరుద్యోగ యువత టాంకామ్ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలంగాణ గిగ్ వర్కర్స్ యాక్ట్ దేశానికి ఆదర్శం అసంఘటితరంగా కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, స్థానిక నిరుద్యోగ యువత ఈ అవకాశాల్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలకు నలవాలని ఆయన పేర్కొన్నారు

# హుజూరాబాద్‌లో ఎసిబికి చిక్కిన మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్

**రూ. 50,000 లంచం తీసుకుంటుండగా**

**రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ చేసిన అధికారులు**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 15 :**
కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మున్సిపాలిటీలో అవినీతి చేప ఏసీబీ వలకు చిక్కింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్ (రాజు)గా పనిచేస్తున్న నుసం సుధాకర్ రెడ్డి బుధవారం ఓ కాంట్రాక్టర్ వద్ద నుంచి రూ. 50,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన 'స్టార్మ్ వాటర్ డ్రెయిన్' (వరద నీటి కాలువ) పనులకు సంబంధించి ఫైనల్ బిల్లును ప్రాసెస్ చేసేందుకు, అలాగే మెజర్మెంట్ బుక్ (వీ-దీశీశీ)లో వివరాలు నమోదు చేసేందుకు ఏఈ సుధాకర్ రెడ్డి కాంట్రాక్టర్ నుంచి లంచం డిమాండ్ చేశారు. దీనిపై సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బుధవారం హుజూరాబాద్‌లోని ఆర్టీసీ డిపో చౌరస్తా వద్ద బాధితుడి నుంచి రూ. 50,000 నగదు తీసుకుంటుండగా, కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు మెరుపు దాడి చేసి సుధాకర్ రెడ్డిని పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి, కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు లేదా వాట్సాప్ నంబర్ 9440446106 కు ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

# నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 15, 2026:** వాహన దారులు రహదారి భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకో వాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, గుడిపేట పోలీస్ బెటాలియన్ అడ్మిన్ వెంకటరాములు, జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ – అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్ల చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బ్రీత్ ఎనలైజర్స్, స్పీడ్ గన్స్ అవసరం మేరకు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. - -పులిగుండాల ప్రాజెక్ట్ పరిసరాల్లో కాటేజీల నిర్మాణానికి 4 కోట్లు మంజూరు.**

**-కనకగిరి హిల్స్ అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలి. - పర్యాటకుల సౌలభ్యం కోసం డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి.**

**-పెనుబల్లి మండలం బ్రాహ్మల్ల కుంట గ్రామంలో పులిగుండాల ట్యాంక్ వద్ద పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ను ప్రారంభించి, పరిశీలించిన డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి.**





**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** పెనుబల్లి మండలం బ్రాహ్మల్లకుంట గ్రామంలోని పులిగుండాల ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.డిప్యూటీ సీఎం బుధవారం, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా బోటింగ్, వాటర్ ఫాల్స్, జంగిల్ సఫారీ లను ప్రారంభించారు.

**ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

ఈ అందమైన ప్రదేశాన్ని పరిచయం చేసిన స్థానిక ఎమ్మెల్యే, డి.ఎఫ్.ఓ. లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, తెలంగాణలోని ప్రకృతి సౌందర్యాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.కనకగిరి హిల్స్ అభివృద్ధిని తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పులిగుండాల ప్రాజెక్ట్ నీటి పరిసర ప్రాంతాల్లో రెండు వైపులా కాటేజీల నిర్మాణానికి 4 కోట్లు సిఎస్ఆర్ నిధుల నుండి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పనుల అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేసి, పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే కాలపట్టికను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు.పర్యాటకులు ఈ ప్రాంతానికి సులభంగా చేరుకునే విధంగా డబుల్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో ఒకటిగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

కనకగిరి హిల్స్ వంటి అందమైన ప్రాంతాలను సందర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎకో టూరిజం క్రింద రాష్ట్రంలో టాప్ 3 గమ్యస్థానాలలో ఒకటిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన పూర్తి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిపై పూర్తి దృష్టి సారించిందన్నారు. అలాగే ఈ ప్రాంతానికి వెళ్లే యాక్సెస్ రోడ్డు ను డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి తక్షణమే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు.గత ప్రభుత్వం ప్రారంభించి మిగిలిపోయిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను ప్రస్తుత ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు ఆ ప్రాజెక్ట్ నుండి ఈ ప్రాంతానికి నీటిని తీసుకువచ్చి నిరంతర నీటి సరఫరా కల్పించే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి, సాధ్యమైతే ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ**

చెట్లు లేకుండా జీవనం సాధ్యం కాదని, మనిషి జీవితం చెట్లపై ఆధారపడి ఉందని తెలిపారు. మనకు అవసరమైన ఆక్సిజన్ చెట్ల నుంచే లభిస్తుందని, మనిషి అవసరాలకు ఉపయోగించే మంచం వంటి అనేక వస్తువులు కూడా చెట్ల నుంచే వస్తాయని తెలిపారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం, మంత్రులు ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కనకగిరి హిల్స్‌కు ఎకో టూరిజం క్రింద నిధులు, నీలాద్రి హిల్స్‌కు దేవాలయ పర్యాటక అభివృద్ధి క్రింద నిధులను డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు.మన చుట్టూ ఉన్న అందమైన ప్రకృతిని కాపాడేందుకు అధికారులు ఎంతో శ్రమిస్తున్నారని తెలిపారు. పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, మన సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14 నుండీ అగ్నిమాపక వారోత్సవాలు

## జిల్లా ఎస్పీ మహేష్ బి . గితే - అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 15 :** ఈ నెల (14 వ తేదీ ) నుండి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి . గితే తెలిపారు అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఐడీఓసీలో జిల్లా కలెక్టర్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ... అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని స్కూల్స్, హాస్పిటల్స్, అపార్ట్మెంట్స్, గ్యాస్ గోడౌన్స్, పెట్రోల్ బంక్స్, సినిమా హాళ్లు, పరిశ్రమలకు వెళ్లి అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ, అగ్ని ప్రమాదాలు తగ్గించడం ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాల



వినియోగం, మంటలు ఆర్పడం, భవనాల నుంచి ఎలా బయటికి రావడం, పొగ నిండిన గదుల్లో నుంచి బయట పడడంపై తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఓ నరేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే మ్యాప్ ను పరిశీలించిన వ్యవసాయ శాఖ

## సర్వే చేసిన మ్యాప్ కి ఉపగ్రహాలతో క్రాప్ బుకింగ్ అనుసంధాన విధానం



**మీడియా టుడే మధిర:**

ములుగుమాడు గ్రామంలో ఇటీవల జరిగిన రీ సర్వే చేసిన విధానాన్ని వ్యవసాయ శాఖ కమిషనరేట్ సిబ్బంది బుధవారం మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ సర్వే నిర్వహించగా దానిపై లోతుగా అధ్యయనం చేయ తలంచి స్థానిక సర్వేయర్ తో చర్చించి రీసర్వే చేసిన మ్యాప్ కి ఉపగ్రహాలతో క్రాప్ బుకింగ్ అనుసంధాన చేయుటకు గల సాధ్య సాధ్యాలను పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు కార్యాలయం నుండి ఉపచంచాలకులు అనిత, సహాయ సంచాలకులు రత్నాకర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాల శాస్త్రవేత్తలు నీలిమ వారి బృందం, స్థానిక ఎంఆర్ఓ ఉషా శారద, సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర స్వర్ణ విజయం చంద్ర, ఏవో సాయి శివ ,గ్రామ సర్పంచ్ గంటా తిరుపతమ్మ, ఏ ఈ ఓ కృష్ణకుమారి,సర్వేయర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన లక్ష్మీనృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

## మహా కుంభాభిషేకం, చక్రస్నానంతో ముగింపు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:కీసర ఏప్రిల్ 15**

శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి స్వామి వారి అష్టాదశ 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిసాయి. వారికి మహా పూర్ణాహుతి అనంతరం స్వామి వారి శతగటభిషేకానికి మహా కుంభాన్ని ఆలయ ఫౌండర్ ఉ చైర్మన్ మల్లారప లక్ష్మీనారాయణ చేతుల మీదుగా వెద పండితులకు అందజేయడం జరిగింది .పంచామృతాలు వివిధ రకాల జలాలుతో స్వామివారికి శతఘటభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం సుదర్శన పెరమాల్ కి చక్రస్నానంతో ఈ యొక్క బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

**వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు**

1. తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు
2. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ప్రసూన3. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరి వర్ధన్ రెడ్డి 3 రోజుల బ్రహ్మోత్సవాలలో శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమం జరిగింది. మరియు కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం, సోలిస్ హాస్పిటల్ వారిచే ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు.ఈ యొక్క బ్రహ్మోత్సవాలకు సహకరించిన పారిశుధ్య కార్మికులకు, సోలీస్ హాస్పిటల్ వారికి ,కేర్ హాస్పిటల్ వారికి, పోలీస్ సిబ్బందికి ,ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఆలయం ఫౌండర్ ఉచైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పోలిశెట్టిగూడెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. సమానత్వం, విద్య మరియు హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఆలోచనలు నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గ్రామ కమిటీ, నాయకులు పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు

# బాబాసాహెబ్ అంబేద్కర్

- తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ అసోసియేషన్ మల్టీ జోన్ అధ్యక్షులు ఐనాల సైదులు.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

ఒకే మనిషి ఒకే విలువ సూత్రాన్ని బోధించి, అంతరాలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా వందేళ్ళ భారతావని కావలసిన సామాజిక చైతన్యాన్ని అందజేసిన ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శనీయులని తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ అసోసియేషన్ మల్టీ జోన్ అధ్యక్షులు ఐనాల సైదులు అన్నారు. మంగళవారం వరంగల్ ఎక్స్ రోడ్ లోని సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జానకి, వనజ, సౌగంది, సాయి లిఖిత, భగవత్ ,దాక్షాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**రాయికల్-మీడియా టుడే -ఏప్రిల్ 15:**

రాయికర్ ఆటో సంక్షేమ సంఘం అడ్డా 3 అద్వర్యంలో బుధవారం కుట్లకుంట గ్రామానికి చెందిన అటో డ్రైవర్ నీతి మారుతి కుటుంబానికి 5500 రుపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆటో సంక్షేమ సంఘం అధ్యక్షులు సామ్లల్ల ప్రసాద్ మాట్లాడుతూ మారుతి ఇటీవల విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు...అయనకు ముగ్గురు సంతానము, ఇల్లు కూడా లేదు..వారి కుటుంబ పరిస్థితి చూచి మాకు తోచిన సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జమీల్, సభ్యులు అప్రోజ్, మొసిన్, పెద్దులు, శేఖర్, జలీల్, నరేష్, అంజయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, మహేష్, రవి, సాబీర్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ మృతి

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



పూర్వ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జ్ జిల్లా వాసులకు సుపరిచితులు సామాన్య కార్యకర్తల ఆశాజ్యోతి కరుడుగట్టిన కాంగ్రెస్ వాది మహమ్మద్ జావేద్ ఖమ్మం నగరం నుండి హైదరాబాద్ వెళ్తూ సూర్యాపేట వద్ద( కొత్త హైవే) పిల్లలమర్రి గ్రామం వద్ద రోడ్ యాక్సిడెంట్లో చనిపోయినారు. అందరినీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తి దూరమయ్యారంటే ఇంకా నమ్మశక్యం కావడం లేదు నిన్ననే జిల్లా కార్యక్రమంలో అందరినీ ఆప్యాయంగా పలకరించిన జాబేద్ గారు ఇక లేరు అన్న విషయం చాలా బాధాకరం,విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు తీవ్రమైన దిగ్భ్రాంతికి గురయ్యారు.

## ఎల్ ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ ఏప్రిల్ 15 మీడియా టుడే**

మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన దేశిరెడ్డి నరసింహారెడ్డి ఇటీవల అనారోగ్య కారణంగా పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్లో చేరడం జరిగినది.కాగా ఆయనకు చికిత్స నిమిత్తం సర్జరీకి అవసరమైన ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా దేశ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, మాజీ ఎంపీపీ నూతి రమేష్,మాజీ మచ్చగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, రెడ్ల రేపాక సర్పంచ్ దేశబోయిన బాలస్వామి యాదవ్,అక్కంపల్లి గ్రామ సర్పంచ్ దేశి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ నిమ్మల కృష్ణ ముదిరాజ్,రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్,బుంగపట్ల రామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యతగా గుర్తించాలి

## అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**


ఖమ్మం : రోడ్డు భద్రత సామాజిక బాధ్యతగా గుర్తించాలని అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్ అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతపై విద్యార్థులకు అరైవ్ ఆలైవ్ అవగాహన కార్యక్రమం నగరంలోని ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీ మాట్లాడుతూ...రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతని, ఇది ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్, కార్లలో సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగాన్ని నియంత్రించడం వంటి నిబంధనలు పాటించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందన్నారు.యుద్ధాలలో, నేరాలల్లో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది చనిపోతున్నారనేది వాస్తవమని, ప్రతి సంవత్సరం సుమారు 1.8 లక్షల మంది ప్రాణాలు కోల్పోతుండగా, ప్రతి నిమిషానికి ఒక ప్రమాదం జరుగుతోందని, ప్రతి మూడు నిముషాలకు ఒకరు చనిపోతున్నారని పేర్కొన్నారు. మృతులలో అత్యధికులు 18-45 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఎక్కువ వున్నారని తెలిపారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్యం, రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల ఈ మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు.విదేశాల్లో కఠినమైన చట్టాలు, భారీ జరిమానాలు ఉండటంతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తారని, కానీ ఇండియాలోకి రాగానే అవే నిబంధనలను నిర్లక్ష్యం చేస్తారని, ఈ అలసత్వం వల్ల ఏటా భారీగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా పిల్లలకు రోల్ మోడల్ (ఆదర్శం)గా నిలవాలని, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం వంటివి నిత్యజీవితంలోపాటిస్తూ, పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలో, తల్లిదండ్రులు ఇంట్లో భద్రతా అలవాట్లను ప్రోత్సహించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. అవగాహన కార్యక్రమంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని కుటుంబ సభ్యులకు, బంధువులకు అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ..చిన్న నిర్లక్ష్యపు చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు.రోడ్డు ప్రమాదం వల్ల కుటుంబంలోని వ్యక్తిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని, ఇది తీవ్రమైన దుఃఖం, మానసిక వేదన, నిత్యజీవితంలో పెను మార్పులను కలిగిస్తుందని, మానసిక ఒత్తిడి, ఆర్థిక కష్టాలు ఎదురవుతాయని గుర్తించాలన్నారు. బయటకు వెళ్లిన వ్యక్తులు క్షేమంగా ఇంటికి చేరుకోవడం కోసం హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించడం, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని కుటుంబ సభ్యులు చెప్పాలన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తామని, హెల్మెట్/సీటు బెల్ట్ ధరిస్తామని, మద్యం తాగి వాహనం నడపమని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా ఢఆర్డర్ ప్రసాద్ రావు, ఆర్టివో రాజశేఖర్, ఏసీపీలు రమణమూర్తి, మహేష్, శ్రీనివాసులు, సర్వర్, సిఐలు భానుప్రకాష్, కరుణాకర్,బాలకృష్ణ, మోహన్ బాబు,రాజిరెడ్డి, సత్యనారాయణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో పలుచోట్ల

# భారత రత్న డా.బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**





ఖమ్మం జిల్లా చింతకాని మండలం నరసింహాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు (ఎల్ వి ఆర్) దళిత రత్న అవార్డు గ్రహీత పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లిం ప్రతి ఒక్కరు అనుసరించి నడవాలని ప్రతి చిన్న పిల్లలు మంచిగా చదువుకోవాలని ఉన్నత విద్యా సాధించాలని ఉద్యోగరీత్యా స్థిరపడాలని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో స్థిరపడాలని మాట్లాడడం జరిగినది.అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా అటవీ శాఖ అధికారి నరసింహపురం గ్రామ దళిత బంధు స్పెషల్ ఆఫీసర్ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రిజర్వేషన్ల ఫలాలు పొందాలని బీద కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడాలని మాట్లాడటం జరిగినది.ఈ కార్యక్రమంలో చింతకాని ఎమ్మార్వో ఉన్నత అధికారులు ఫారెస్ట్ ఏఎస్ఐ కిషోర్ అలాగే నరసింహపురం గ్రామ అంబేద్కర్ కమిటీ సభ్యులు. అలాగే నరసింహపురం గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్ కుల పెద్దలు వివిధ రాజకీయ పార్టీ పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది. అదేవిధంగా మరొక కార్యక్రమంలో ఖమ్మం జెడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మరొక సందర్భంలో చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలోగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ మహిళా మండలి అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి మాదిగ జిల్లా సీనియర్ నాయకురాలు ఉప్పెల్లి నరసమ్మ మాదిగ చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు మాదిగ జిల్లా సీనియర్ నాయకులు కుక్కల రాములు మాదిగ జిల్లా సీనియర్ నాయకులు లంక నరసింహారావు మాదిగ ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ మాదిగ సీనియర్ నాయకులు బండ్ల నాగేశ్వరావు మాదిగ నరసింహాపురం గ్రామ ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు

**సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**

**జిల్లా కేంద్రంలో నేతన్న చౌరస్తాలో పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 15 :**




ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఆరైవ్ - అలైవ్ (ూతీతీఱఙవ ూశ్రీఱఙవ) కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్,రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నేతన్న చౌరస్తా వద్ద వాహనదారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు స్వీయక్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచన్నారు. రోడ్డు పై ప్రయాణం చేసే సమయాల్లో మనం చేసే చిన్న చిన్న తప్పిదాలు మనతో పాటు ఎదుటివారిని కుటుంబాలని రోడ్డుపై పడేయచ్చని,ట్రాఫిక్ నింబంధనలు ఉన్నది మీ రక్షణ కోసమే అని ట్రాఫిక్ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, స్వీయారక్షణార్ధం హెల్మెట్ తప్పక ధరించాలని, వాహనాలు నడిపే సమయాల్లో మొబైల్ ఫోన్ వడాద్దని,తల్లిదండ్రులు మైనర్ పిల్లలు వాహనాలు ఇవ్వవద్దని మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వస్తున్నామని ప్రజలు వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ. రక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత సూచనలు పాటించాలన్నారు. ప్రాణాలు అమూ ల్యమైనవని, ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఎవరికివారు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఎస్.ఐ శ్రీకాంత్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్,ఖఎజఱ పృథ్విధర్ పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ మృతి

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



పూర్వ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జ్ జిల్లా వాసులకు సుపరిచితులు , సామాన్య కార్యకర్తల ఆశాజ్యోతి కరుడుగట్టిన కాంగ్రెస్ వాది మహమ్మద్ జావేద్ ఖమ్మం నగరం నుండి హైదరాబాద్ వెళ్తూ సూర్యాపేట వద్ద( కొత్త హైవే) పిల్లలమర్రి గ్రామం వద్ద రోడ్ యాక్సిడెంట్లో చనిపోయినారు. అందరినీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తి దూరమయ్యారంటే ఇంకా నమ్మశక్యం కావడం లేదు నిన్ననే జిల్లా కార్యక్రమంలో అందరినీ ఆప్యాయంగా పలకరించిన జాబేద్ గారు ఇక లేరు అన్న విషయం చాలా బాధాకరం,విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు తీవ్రమైన దిగ్భ్రాంతికి గురయ్యారు.

# శాతవాహన విశ్వవిద్యాలయంలో రహదారి భద్రత అవగాహన సదస్సు


**సురక్షితంగా వాహనాలు నడపండి - కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం**

**రాష్ డ్రైవింగ్ వీడండి- ఆచార్య ఉమేష్**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 15 :** నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జరుగుతున్న రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సును విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి సతీష్ కుమార్ అధ్యక్షతన జరగగా అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మానవ జీవితం చాలా ముఖ్యమైనదని దీని కొరకు రహదారి భద్రతా నియమాలు పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపకులపతి ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా యువత రాష్ డ్రైవింగ్ వీడి జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఒక వ్యక్తిని కోల్పోతే కుటుంబం మొత్తం అనాథగా మారుతుందని విద్యార్థులు రహదారులపై బాధ్యతాయుతంగా ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యాన్ని చేరాలని భద్రతా వారోత్సవాల సూచనలను అందరికీ తెలియజేయాలని ప్రచారం ద్వారానే ప్రమాదాలను అరికట్టవచ్చని తెలియజేశారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ యువత సురక్షితంగా రక్షణాత్మకంగా వాహనాలు నడపాలని 90 శాతం రోడ్డుపై జరిగే ప్రమాదాలలో మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని సురక్షితమైన డ్రైవింగ్ కొరకు నిబంధనలను పాటించాలని ,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని , ట్రిపుల్ రైడింగ్ వీడాలని, తప్పనిసరిగా సీట్ బెల్ట్ లు ధరించాలని, మూల మలుపుల వద్ద జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలంటే యువత అనుక్షణం అప్రమత్తతో వాహనాలు నడపాలని , ముఖ్యంగా స్పీడ్ నిబంధనలను పాటించాలని, నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోవద్దని , ప్రతి మూడు నిమిషాలకు ఒక ప్రమాదం జరుగుతుందని అందులో ఒకరు మృతులైతున్నారని, దానివలన వారి కుటుంబ సభ్యులు ఎంత వేదన చెందుతారో అర్థం చేసుకోవాలని , విశ్వవిద్యాలయ విద్యార్థులు భద్రతా సూచనలను ప్రచారం ద్వారా అందరికీ తెలియజేయాలని సూచించారు.గౌరవ అతిథిగా విచ్చేసిన ట్రైనీ ఐపీఎస్ సోహన్ సునీల్ మాట్లాడుతూ సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, తాగి వాహనాలు నడపరాదని సూచించారు. మరొక అతిది కొత్తపల్లి ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ మాట్లాడుతూ సెల్ఫీల మోజులో కూడా ప్రమాదాలకు గురవుతున్నారని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపారాదని తెలియజేశారు. ఈ భద్రత అవగాహన సదస్సులో భాగంగా కరపత్రాన్ని విడుదల చేయగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎన్నారై నిధుల సహకారంతో విశ్వవిద్యాలయ విద్యార్థులకు సురక్షితంగా వాహనాలు నడపడానికి హెల్మెట్లను బహూకరించారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి టు వి సి డా. హరికాంత్ పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. పద్మావతి, డా. అబ్రారుల్ బకి, చీఫ్ వార్డెన్ డా. మునవర్ మునావర్, ఆచార్య సుజాత, డా. జోసఫ్ డా. ప్రసాద్, డా. కిరణ్, డా. విజయప్రకాశ్, డా. మనోజ్, డా. నరేష్ వివిధ విభాగాల అధిపతులు కామర్స్,ఆర్ట్స్, న్యాయ, సైన్స్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 15:** భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అన్నారు. రాయికల్ తహసీల్దార్ కార్యాలయంను బుధవారం అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ, సాధాబైనామకు సంబంధించిన అంశాలపై అదనపు కలెక్టర్ చర్చించారు. నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని...మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జనగణనకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం

**- మండల సభల ప్రధాన లక్ష్యం**

**కొడకండ్ల తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**







**నగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్ 15:** మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం రోజు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.
ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహిస్తోన్న వివిధ సేవలు, దస్త్రాల నిర్వహణ, హాజరు పట్టికలు, తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రికార్డు రూంను తనిఖీ చేసి, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ సేవల అమలు వంటి అంశాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు.కార్యాలయంలో పరిశుభ్రత చర్యలు పాటించాలని, రికార్డుల సంరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని తెలిపారు.అనంతరం కొడకండ్ల మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఈ నెల 16న జరిగే మండల సభల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమావేశం ఏర్పాటు చేసి, సమీక్షించారు.ఈ నేపథ్యంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. మండల స్థాయిలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వెంటనే పరిష్కరించేందుకు మండల సభలు ముఖ్య వేదికగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. సభను సమర్థవంతంగా నిర్వహించాలని, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మైక్ నిర్వహణ, మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ముఖ్యంగా సన్నబియ్యం, రేషన్, గృహ నిర్మాణాలు, తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని పేర్కొన్నారు. సభల నిర్వహణలో సమయపాలన పాటిస్తూ, అందిన ప్రతి అర్జీని నమోదు చేయాలని తెలిపారు.మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని సూచించారు.ఈ తనిఖీలో, గృహ నిర్మాణ పీడీ మాత్రు నాయక్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఎంపిడిఓలు నాగశేషాద్రి సూరి, వెంకటేష్, తహసీల్దార్ లు అనిల్ బాబు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**







**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్15:** బుధవారం రోజు కొడకండ్ల మండల పరిధిలోని మొండ్రాయి గ్రామ పంచాయతీలో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణాల్లో నాణ్యత, పురోగతి, సౌకర్యాల అమలు వంటి అంశాలను సవివరంగా తనిఖీ చేశారు.ప్రతి ఇల్లు వద్ద గదుల నిర్మాణం, ప్లాస్టరింగ్ పనులు, తలుపులు, కిటికీల అమరిక, విద్యుత్, తదితరాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విధంగా ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, ఇప్పటివరకు ఎన్ని విడతల్లో డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఎదురవుతున్న సమస్యలు, అవసరాల గురించి ఆరా తీశారు. ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. మండలంలోని మొండ్రాయి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువలు నిరంతరం శుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, చెత్తతో కాలువలు మూసుకుపోకుండా జాగ్రత్త పడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఈ పరిశీలనలో గృహ నిర్మాణ పీడీ మాత్రు నాయక్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-టీజీఈ జెఎసి ఖమ్మం**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్ టీచర్స్ వర్కర్స్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో గౌరవ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ పి .శ్రీనివాస్ రెడ్డి కి జెడ్ ఎస్ జైపాల్, మోదుగు వేలాద్రి, అధ్యక్షతన వినతి పత్రం సమర్పించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల మరియు పెన్షనర్స్ (టీజీజాక్ ) యొక్క రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమవేశంలో తీసుకున్న తీర్మాణాల నిర్ణయం మేరకు దశల వారి ఆందోళనలలో భాగంగా అన్నీ (33) జిల్లాల లో హైదరాబాద్ సిటీ లో, సెక్రటేరియట్ తో కలిపి యావత్ తెలంగాణలో గల సమస్త మండల కార్యాలయాలలో, డివిజన్ కార్యాలయాలలో, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో సంబంధిత అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన, ఈ క్రింది తెలిపిన దీర్ఘకాలిక పెండింగ్ (4) ప్రధాన సమస్యలను పరిశీలించి, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.1. (2)వ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలి: పిఆర్సి కమిటీ ఏర్పాటు చేసి దాదాపుగా 30 నెలలు పూర్తి అయిన నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు 51% ఫిట్ మెంటుతో తెలంగాణ లో 2వ పి.ఆర్.సి ని అమలు చేయాలని, పి.ఆర్.సి కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లో పొడిగించొద్దని పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించి, జూన్ 2 లోపు అమలు చేయాలి. లేనట్టయితే టీజీజాక్ కార్యాచరణ ఉంటుందని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాము.2. పెండింగ్ బిల్లుల విడుదల: ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు ?700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకు పోతున్నాయి. కావున ఏక మొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ.13000 కోట్లను వెంటనే ఏక మొత్తంగా విడుదలచేసి పెన్షనర్స్ కుటుంబాలు ఇబ్బందులు పడకుండా చూడాలి. 3. ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల మంజూరు: ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై మంత్రివర్గ ఉపకమిటి ఇప్పటికే నిర్ణయం తీసుకొన్నప్పటికి దీన్నీ వెంటనే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలుమార్లు టీజీజాక్ తో జరిపిన సమావేశాలలో చెబుతున్నప్పటికీ అమలు కావడంలేదు. దీనివల్ల ఉద్యోగులు పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త ఎహెస్ స్కీం విధి విధానాలను వెంటనే రూపొందించి, మే 1వ తేది నుండి ఉద్యోగులు మరియు పెన్షనర్లకు వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలి. 4. ఎ) రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ (సీపీస్ )ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం (ఒపీస్ ) ను పునరుద్ధరణ చేయాలి. బి) 01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం (ఒపీస్ ) ను అమలు చేయాలి.పైన తెలిపిన (4) ప్రధాన డిమాండ్ లతో పాటు తెలంగాణ రాష్ట ప్రభుత్వ ఉద్యోగులకు సంబందించిన, మిగిలిన దీర్ఘకలికంగా ఉన్న (64) అంశాలలో పెండింగ్ లో ఉన్న వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో , ట్రెసా జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, సత్ఫ అధ్యక్షులు రంజాన్, టీజీవో కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టి ఎన్ జి ఓ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏలూరి కోణార్, ఎస్ జి పి ఏ అధ్యక్షులు పరిష పుల్లయ్య, తెలంగాణ గవర్నమెంట్ రిటైర్డ్( టీజీరియా ) ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు వెంకటపతి రాజు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు రవికుమార్ నాగేశ్వరరావు, ఈ.రామకృష్ణ, , టీఎన్జీవో మాజీ అధ్యక్షులు పూర్వా జేఏసీ చైర్మన్ పొట్టపింజర రామయ్య, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ కార్యదర్శి కాంపాటి వెంకటరమణ, పంచాయతీరాజ్ మినిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం . రాజేష్ గుప్తా, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు .అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగన్న, గుప్త, గోవింద కృష్ణయ్య, అన్వర్, ఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జావిద్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం నియోజకవర్గానికి చెందిన మహ్మద్ జావిద్ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పాటు పనిచేసి, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించిన జావిద్ మరణం కాంగ్రెస్ పార్టీకే కాకుండా బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. శోక సంద్రంలో ఉన్న జావిద్ కుటుంబ సభ్యులకు నామ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## చిన్నంబావి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 16న గ్రామసభ

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, ఏప్రిల్ 15**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్షించేందుకు ఈ నెల 16వ తేదీన చిన్నంబావి మండలంలో మండల స్థాయిలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామస్వామి తెలిపారు. ఈ గ్రామ సభల్లో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాల అమలును సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, సూచనలు ఈ వేదికలో తెలియజేసి ప్రభుత్వ పథకాల అమలుకు సహకరించాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు అడ్మిషన్లు అందజేస్తున్న అధ్యక్షురాలు- బల్గూరి స్నేహ దుర్గయ్య




**కోదాడ, ఏప్రిల్ 15 (మీడియా టుడే)-:**
ఆస్క్ కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పాలిటెక్నిక్, టిజి ఆర్జెసి కోచింగ్ సెంటర్ లో విద్యార్థులకు అడ్మిషన్లు అందజేస్తున్న అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ది:16-04-2026 నుండి పాలిటెక్నిక్, టీజి ఆర్జెసి తరగతులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడతాయని విద్యార్థిని విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా తరగతులకు హాజరు కావాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు పాలిటెక్నిక్, టీజీ ఆర్జెసి కోచింగ్ లో ఎక్కువ అడ్మిషన్లు తీసుకోవడం పట్ల ఆస్క్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, పర్యవేక్షకులు బొడ్డు. హుస్సేన్, నందిపాటి సైదులు, కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, మాతంగి. సురేష్, కనుకు శ్రీకాంత్, విద్యార్థి ఎం గగన్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2లోగా ఉద్యమకారులను గుర్తించండి


### గుర్తించకుంటే ప్రభుత్వం పతనమే

### సంగిశెట్టి క్రిస్టఫర్ మలిదశ ఉద్యమకారుడు

**వలిగొండ ఏప్రిల్ 15 మీడియా టుడే**
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకాలకు ఇచ్చిన హామీలపై జూన్ రెండులోగా స్పష్టమైన ప్రకటన చేయాలని లేకుంటే ప్రభుత్వం పతనం కాక తప్పదని మలిదశ ఉద్యమకారుడు టి యు జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యమకారుల హామీలపై నాన్చుడు ధోరణి అవలంబిస్తుందని హైకోర్టు ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఉద్యమకారులతో పెట్టుకుంటే గత ప్రభుత్వని ఇంటికి సాగనప్పినట్లే ఈ ప్రభుత్వాన్ని కూడా ఇంటికి సాగనంపడం ఖాయమని ఆయన అన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో సీమంత కార్యక్రమం

**చిలుకూరు ఏప్రిల్ 15 (మీడియా టుడే)-:**



హుజూర్నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని చిలుకూరు సెక్టార్ అంగన్వాడి కేంద్రం 4 నందు పోషణ పక్షంలో భాగంగా సామూహిక సీమంత కార్యక్రమము ను నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుభాష్ పాల్గొని గర్భిణీ స్త్రీలకు ఐదు సంవత్సరముల లోపు బాల బాలికలకు పోషక ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేశారు. బిడ్డ యొక్క వెయ్యి రోజుల బ్రెయిన్ డెవలప్మెంట్ దశలవారీ విషయాలను విశదీకరించారు. అనంతరము సీమంత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సునీత. టీచర్ సిరికొండ కవిత. వార్డు మెంబర్లు మహిళలు తల్లులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

### - ఎమ్మెల్యే జారే ఆదినారాయణ - రోడ్డు భద్రత సామాజిక బాధ్యత: ఎస్పీ రోహిత్ రాజు

### సురక్షిత ప్రయాణమే అరైవ్ - అలైవ్ కార్యక్రమం లక్ష్యం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్15(మీడియా టుడే):**
రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు “అరైవ్ ఎలైవ్” కార్యక్రమం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని,మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలి - ఎస్పీ. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, “అరైవ్ ఎలైవ్” కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం అని తెలిపారు. ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరిస్తూ,ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో వక్తృత్వ పోటీలు నిర్వహించగా అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,ఎస్పీ రోహిత్ రాజు,మున్సిపల్ చైర్మన్ శశికళ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం రోడ్లపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి,వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు,ప్రజలు కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ,వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు,మున్సిపల్ కమిషనర్ నాగరాజు,అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్సై యాయాతి రాజు,అదనపు ఎస్ఐ అఖిల,ఎంపీడీవో అప్పారావు, మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు,సర్పంచులు, ఉప సర్పంచులు,అంగన్వాడి కార్యకర్తలు, వివోఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 17 వ తారీకు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### టీజీఈ జెఏసి ఖమ్మం

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్ టీచర్స్ వర్కర్స్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ పి .శ్రీనివాస్ రెడ్డి కి జెడ్ ఎస్ జైపాల్,మోదుగు వేలాద్రి, అధ్యక్షతన వినతి పత్రం సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల,గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల మరియు పెన్షనర్స్ యొక్క రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమవేశంలో తీసుకున్న తీర్మాణాల నిర్ణయం మేరకు దశల వారి ఆందోళనలలో భాగంగా 17వ తారీకు మధ్యాహ్నం భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు మండల కార్యాలయాలలో, డివిజన్ కార్యాలయాలలో, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో సంబంధిత అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన, ఈ క్రింది తెలిపిన దీర్ఘకాలిక పెండింగ్ (4) ప్రధాన సమస్యలను పరిశీలించి,వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి అనుమతి కోరుతూ వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో టీజీఈ జెఏసి భాగస్వామ్య సంఘాలు అందరూ పెద్ద ఎద్దుల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో , టి ఆర్ ఈ ఎస్ ఎ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, టి ఎస్ యు ఎఫ్ అధ్యక్షులు ఎస్ కే. రంజాన్, టి జి ఓ కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టి ఎన్ జి ఓస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు



కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏలూరి కోణార్, ఎస్ జీ పీ ఎ అధ్యక్షులు పరిష పుల్లయ్య, తెలంగాణ గవర్నమెంట్ రిటైర్డ్( టీజీఆర్ఈఎ) ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు వెంకటపతి రాజు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు రవికుమార్ నాగేశ్వరరావు, ఈ.రామకృష్ణ, టీఎన్జీవో మాజీ అధ్యక్షులు పూర్వా జేఏసీ చైర్మన్ పొట్టపింజర రామయ్య, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ కార్యదర్శి కాంపాటి వెంకటరమణ, పంచాయతీరాజ్ మినిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రాజేష్ గుప్తా, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ కే.అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగన్న, గుప్త, గోవింద కృష్ణయ్య, అన్వర్, ఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నోటీసు ఇవ్వకుండానే స్థల ఆక్రమణ బాధితుడు వేముల శ్రీనివాస్



**కోదాడ, ఏప్రిల్ 15 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణానికి చెందిన వేముల శ్రీనివాస్ అనే వ్యక్తి కోదాడ-మేళ్లచెరువువెళ్లే రోడ్లో చాలా కాలం నుండి తాను2008 లో గఫూర్ అనే అతను దగ్గర 152 గజాల ఈ స్థలమును కొనుగోలు చేశాడు. ఈ స్థలంలో చాలా కాలం నుండి మెకానిక్ షెడ్డు వేసుకొని జీవనం సాగిస్తున్నాడు. కొంతమంది ఒత్తిళ్ళ మేరకు మున్సిపల్ ఆఫీస్ వాళ్లు గతంలో ఈ స్థలాన్ని ఆక్రమించాలని ప్రయత్నం చేయడంతో బాధితుడు తన సొంత భూమి కావడంతో వేముల శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించాడు. కోర్టుకు మున్సిపల్ కమిషనర్ హాజరై లీగల్ గా అన్ని శ్రీనివాస్ కే ఉన్నవీ మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పేసిందన్నారు. మళ్లీ ఇప్పుడు, రోడ్డు విస్తరణ కొరకు 24 ఫీట్ల రోడ్ తీయాలని ఆలోచన, కమిషనర్ కు కలిగింది చాలా మంచి ఆలోచన,కానీ అది తాను కొనుగోలు చేసిన సొంత భూమి కాబట్టి, తనతో సంప్రదింపులు జరపాలి కదా అంటున్నాడు. కొంతమంది రాజకీయం అడ్డుపెట్టుకొని ఈ శ్రీనివాస్ స్థలం వెనకాలో ప్లాటు ఉండటంతో ఆ ప్లాట్ కు భూమి రేటు కోట్లకు పెరగాలని కమిషనర్ ను ఒత్తిడి చేయించి ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే తన స్థలాన్ని జెసిబి తో కొల్లగొట్టి ఆక్రమించాలని చూస్తున్నారన్నారు. తనకు న్యాయం చేయాలని లేని పక్షంలో తాను ఆత్మహత్య శరణ్యమని బాధితుడు వాపోతున్నాడు.

## ఉప్పల్‌లో అంబేద్కర్ జయంతి సభ ఘన విజయం

### బీఎస్పీ ఆధ్వర్యంలో భారీ హాజరు - బాబాసాహెబ్ ఆశయాలపై నేతల పిలుపు

**ఉప్పల్, ఏప్రిల్ 14 (మీడియా టుడే ప్రతినిధి):**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఉప్పల్ ఇండోర్ స్టేడియంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జాతీయ రాష్ట్ర సమన్వయ కర్త అత్తార్ సింగ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని బాబాసాహెబ్ ఆశయాలను వివరించారు. సమానత్వం, న్యాయం, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయ కర్త చంద్రశేఖర్ ముదిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ప్రభుకుమార్, రాష్ట్ర కార్యదర్శి మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ శీలం అనితా రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఒ జోనల్ ఇంచార్జ్ రవీంద్ర నాయక్ పాల్గొన్నారు. అలాగే ఉప్పల్ ఇంచార్జ్ అప్పారావు, ప్రెసిడెంట్ మింద్రాల నర్సింగరావు, నాయకురాలు మింద్రాల అనితా గారు సహా జిల్లా,




అసెంబ్లీ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభ విజయవంతంగా నిర్వహించబడటంతో నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## వెంకట్ రెడ్డి నగర్‌లో డెవలప్మెంట్ అసోసియేషన్ ఎన్నికలపై డిమాండ్ పెరుగుతోంది

**సంతకాల సేకరణలో భారీగా కాలనీ వాసుల భాగస్వామ్యం**

**ఆలస్యంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆవేదన**




**ఉప్పల్, ఏప్రిల్ 15 (మీడియా టుడే ప్రతినిధి):**
వెంకట్ రెడ్డి నగర్‌లో డెవలప్మెంట్ అసోసియేషన్ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలనే డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు స్వచ్ఛందంగా పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఎన్నికలు ఆలస్యం కావడం వల్ల కాలనీలో అభివృద్ధి పనులు ప్రభావితమవుతున్నాయని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమస్యలు పెరుగుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రజాస్వామ్య పద్ధతిలో కొత్త కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధి కోసం పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం అత్యవసరమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.కోర్ కమిటీ సభ్యులు:జి. శంకరయ్య గౌడ్, వి. వెంకన్న గౌడ్, బనాలా నారాయణ, బిల్లాకంటి యాదయ్య, గజ్జల మల్లయ్య, సోమశేఖర్ గౌడ్, పి. సోమయ్య గౌడ్, జి. యాదమ్మ, ఎన్. శ్రీనివాస్ చారి, పాల నరసింహ, బుచ్చిరెడ్డి, భూపాల్ రెడ్డి, సలీం, గడ్డం నరసింహ, కనకయ్య.ఈ సమావేశంలో కాలనీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బాబా నగర్ హనుమాన్ నగర్‌లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై వినతి

**మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌ను కలిసిన బస్తీవాసులు**



**ఉప్పల్, ఏప్రిల్ 15 (మీడియా టుడే ప్రతినిధి):**
బాబా నగర్ మరియు హనుమాన్ నగర్ బార్డర్ ప్రాంతాల్లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ బస్తీ వాసులు మాజీ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.హనుమాన్ నగర్ నుండి బాబా నగర్ ఐస్ ఫ్యాక్టరీ చౌరస్తా వరకు ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. అయితే ఐస్ ఫ్యాక్టరీ పక్క వీధి మరియు న్యూడిల్స్ వీధిలో డ్రైనేజీ పనులకు నిధులు మంజూరైనా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఆమె దృష్టికి తీసుకువచ్చారు.డ్రైనేజీ పనులు పూర్తి చేసి వెంటనే సిమెంటు రోడ్లు వేయాలని స్థానికులు కోరారు. దీనిపై స్పందించిన మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జలమండలి అధికారులతో మాట్లాడగా, పైపులు స్టాక్‌లో లేనందున ఆలస్యం జరుగుతోందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వెంటనే పైపులు సమకూర్చి పనులు ప్రారంభించాలని అధికారులకు ఆమె సూచించారు. సిమెంటు రోడ్లు కూడా త్వరలోనే వేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుజాత, రవి, సురేష్, గోపి, మనోజ్, పవన్, నరసింహ, గోపాల్, కరుణాకర్, రాధమ్మ, సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 15 (మీడియా టుడే):**



స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కార్యాలయాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ?అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి మెరుగైన సేవలందించేందుకు ఈ కార్యాలయం వేదికగా నిలవాలని కోరారు. వార్డుల అభివృద్ధికి, ప్రజల అవసరాలకు వైస్ చైర్ పర్సన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కౌన్సిల్ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.?మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కి, కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, పట్టణ సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, రైస్ మిల్లర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భట్రాజు సంఘ ఎన్నికలపై కీర్తి సంతోష్ రాజ్ ఫైర్

**నియమాల ఉల్లంఘనపై ఆగ్రహం - సభ్యత్వ నమోదు లేకుండా జిల్లాల ఎన్నికలు ఎలా?**

**బైలా నిబంధనలపై అనుమానాలు వ్యక్తం చేసిన నాయకులు**

**ఆధార్‌తో గుర్తింపు సరిపోతుందా? పారదర్శకత ఎక్కడ?**

**రాజకీయ ప్రభావం పెరిగిందా కుల సంఘాల్లో? - రాష్ట్ర కమిటీ మౌనం ఎందుకు?**



**ఉప్పల్, ఏప్రిల్ 15(మీడియా టుడే):**
రాష్ట్ర భట్రాజు సంఘ ఎన్నికలు జిల్లాల వారీగా కొనసాగుతున్న నేపథ్యంలో, సభ్యత్వ నమోదు లేకుండానే ఎన్నికలను నిర్వహించడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సంఘం విధానాలపై సీనియర్ జర్నలిస్టు కీర్తి సంతోష్ రాజ్ కీలక ప్రశ్నలు లేవనెత్తారు.ఎన్నికల నిబంధనల ప్రకారం ముందుగా సభ్యత్వ నమోదు పూర్తి చేయాల్సి ఉండగా, ఆ ప్రక్రియ లేకుండానే ఎన్నికలు నిర్వహించడం ఎంతవరకు సముచితం అని ఆయన ప్రశ్నించారు. సభ్యత్వం నమోదు లేకపోతే ఎన్నికల్లో పాల్గొనేవారు నిజంగా సంఘానికి చెందిన వారేనా అనే సందేహం తలెత్తుతుందని పేర్కొన్నారు."ఎవరికి తోచినట్టు వారు ఎన్నికలు నిర్వహిస్తే, ఎన్నికల ప్రక్రియకు అర్థం ఏమిటి?" అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత అనుబంధాలు, 'వాడు నా వాడు- వీడు నా వాడు' అనే ధోరణితో కమిటీలను ఏర్పాటు చేయడం వల్ల కుల సంఘాలు రాజకీయ వేదికలుగా మారుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్ వన్ పరిధిలో జరిగిన ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు ఇతర జిల్లాల్లోనూ పునరావృతమవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆధార్ కార్డు ఆధారంగా సభ్యత్వాన్ని గుర్తిస్తున్నామని చెప్పడం సరైన విధానం కాదని, సరైన ధృవీకరణ లేకుండా కమిటీలను ప్రకటించడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నించారు.బైలా, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎన్నికలు జరగాలని, ఆ విధంగా జరగని ఎన్నికలు చెల్లవని స్పష్టం చేశారు. కనీసం ఈ దశలో అయినా సభ్యత్వ నమోదు పూర్తి చేసి, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీని కోరారు.రాష్ట్ర స్థాయి నాయకత్వం సమస్యలపై స్పందించ కపోవడం పట్ల కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సంఘంలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు.సభ్యత్వం లేకుండా ఎన్నికలు నిర్వహించడం కంటే, నియమ నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించడం ద్వారానే సంఘంపై విశ్వాసం నిలబడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**మందమర్రి / మీడియా టుడే,ఏప్రిల్ 15, 2026:**
జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మందమర్రి, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపాలిటీల కమిషనర్లు రాజలింగు, మారుతి ప్రసాద్, మురళీకృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి మందమర్రి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున ప్రజలకు అంతరాయం లేకుండా ప్రతి రోజు నీటిని సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మందమర్రి మండల కేంద్రంలోని నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ దేవానంద్ లతో కలిసి సందర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. టాంకామ్ ద్వారా విదేశాలలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, జర్మనీలో ప్రతి సంవత్సరం 5 లక్షల ఉద్యోగుల అవసరం ఉందని, ప్రతి సంవత్సరం 90 వేల వీసాలు జారీ చేసేందుకు ఆ దేశం ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అధునాతన సాంకేతిక కేంద్రాల (ఎ.టి.సి.)ద్వారా 25 వేల మంది యువతకు వివిధ కోర్సులలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 4 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని తెలిపారు. టామ్ కామ్ ద్వారా 4 నెలల్లో జర్మన్ భాష నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఉపాధి కొరకు ప్రైవేటు ఏజెన్సీల మాటలు నమ్మి మోసపోవద్దని, విదేశాల్లో భారతీయ యువతకు విస్తృతమైన అవకాశాలున్నాయని, టాంకాం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిందని, టామ్ కామ్ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇదే తరహాలో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అనంతరం రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ దేవానంద్‌లతో కలిసి మందమర్రిలోని ఎ.టి.సి. సెంటర్ను సందర్శించారు. ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థలను మరింత అభివృద్ధి చేస్తూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి వివిధ వృత్తి విద్య కోర్సులలో శిక్షణ అందించి స్వయం ఉపాధి దిశగా నిరుద్యోగ యువతను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాలలో కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జంతువుల్లో సైతం సర్జికల్ స్టాప్లర్ పిన్స్

**- కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల లో తొలిసారిగా ప్రయోగం**

**- సురక్షితం , సులభతరం సమయం , శ్రమ , మత్తు ఆదా - డా . పి.పెంటయ్య , అసిస్టెంట్ డైరెక్టర్**

**కోదాడ, ఏప్రిల్ 15 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో గేదె అరల పొట్టకి నిర్వహించిన శస్త్ర చికిత్సలో చర్మానికి జంతువుల్లో తొలిసారిగా సర్జికల్ స్టాప్లర్ పిన్నులను ఉపయోగించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ పౌర వైద్యంలో చాలాకాలం నుండి వాడకంలో ఉన్న ఈ పిన్నులను జంతువుల్లో వాడటం వలన అనేక లాభాలు ఉన్నాయన్నారు. ఆపరేషన్లలో మాములుగా నైలాన్, కాటన్, అక్రిల్ వంటి దారాలతో చర్మం కుట్లు వేస్తామని , ఒక్కోసారి వైద్యులకు సైతం సూది గాయాలవుతాయని, చర్మానికి ఎక్కువ సూది పోట్లు, దారం తెగిపోయే అవకాశం గాయం మానడానికి ఎక్కువ సమయం తో పాటు గాయం పరిమాణం బట్టి కుట్లకు ఎక్కువ సమయం పడుతుంది అన్నారు. అదే సర్జికల్ స్టాప్లర్ పిన్నులు స్టెయిన్లెస్ స్టీల్ తో తయారై సురక్షితమైనవిగా ఉండడమే కాక, క్షణాల్లో గాయాన్ని మూసివేయవచ్చని, అన్ని ఒకే మాదిరిగా పటుత్వంగా ఉండి గాయం విడిపోకుండా ఉంటుందని, త్వరగా మానడానికి ఉపయోగపడుతుంది అన్నారు. చిలుకూరు మండల కేంద్రానికి చెందిన రైతు పాడిగేదే 45 రోజులుగా అజీర్తితో బాధపడుతుండగా ఈరోజు కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో పొట్ట శస్త్ర ద్వారా పొట్టలోని గ్యాస్ పట్టిన కసరు తొలగించి , పొట్ట శుభ్రపరిచి, ఆపరేషన్ గాయాన్ని మూసివేయడానికి చర్మానికి ఈ సర్జికల్ స్టాప్లర్ పిన్స్ వేశామని అన్నారు . మాములుగా 15 నుండి 20 నిమిషాలు పట్టే ఈ కుట్ల సమయం



పిన్నులతో అర నిమిషం లో పూర్తవ్వడం తో , చాలా సమయం ఆదా తో పాటు పశువుకి బాధ , మత్తు ఔషధాలను తగ్గించగలిగామని , వైద్యులకు గాయాలయ్యే అవకాశమే లేదని అన్నారు . ఇన్ని మంచి లాభాలు ఉన్న ఈ పిన్నులనే ఇకనుండి శస్త్రచికిత్సల్లో వాడతామని తెలిపారు.ఈ శస్త్ర చికిత్సలో సిబ్బంది చంద్రకళ, కర్ణ పాల్గొన్నారు

## వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ములవాగు ఇసుక రీచ్ ఆకస్మిక తనిఖీ

**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 15**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ములవాగు ఇసుక రీచ్‌ను పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తో కలసి డీఎస్పీ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక తవ్వకాల విధానం రవాణా అనుమతులు రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ విధానం ద్వారానే ఇసుక సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం, అనధికార నిల్వలు ఉంచడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ఇసుక రవాణాలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరి గా అనుసరించాలని ఆయన స్పష్టం చేశారు

## రోడ్డు ప్రమాదంలో పారువెల్ల వ్యక్తి బైక్ నుండి పడి దుర్మరణం

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 15 :**





ఇల్లంతకుంట మండల పరిధిలోని గాలిపల్లి-జవారిపేట గ్రామాల మధ్య బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామానికి చెందిన వర్కోలు కోటి (28) తన బైక్‌పై వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. గాలిపల్లి శివారులో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న మైలురాయిని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కోటి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారంఅందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు .యువకుడి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## బస్టాండ్ లో ఘనంగా అగ్ని భద్రత వారోత్సవాలు 2026



**కోదాడ, ఏప్రిల్ 15 (మీడియా టుడే)-:**

కోదాడ బస్టాండ్ ఆవరణంలో 2026 అగ్ని భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అగ్నిమాపక అధికారి కే బాబు ప్రారంభించారు. ప్రతిఒక్కరు అగ్ని భద్రతపై అవగాహనా పెంచుకోవాలని అన్నారు. ప్రయాణికులకు బస్సు డ్రైవర్లకు సిబ్బందికి అగ్ని ప్రమాదం ఏ విధంగా మార్చుకోవాలో వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, ఫైర్ సిబ్బంది లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎం శ్రీనివాసరావు, ఆర్ నాగయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుక్కల రాములు మాదిగ కు దళిత రత్న అవార్డు ప్రధానశీ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం జిల్లాఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ ఆధ్వర్యంలో 14వ తారీఖున అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు కుక్కల రాములు మాదిగ కి దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగినది ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించుకునే విషయమై ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల సమస్యలపై ముందుండి పోరాడిన వ్యక్తి ఎన్నో సమస్యలపై ముందుండి నిలబడిన వ్యక్తి మన కుక్కల రాములు కి దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది కుక్కల రాములు జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న వార్ల కు దళిత రత్న అవార్డు ఇప్పించినందుకు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు అందరికీ ఉద్యమాలస్కారాలు తెలియజేసినారు ఖమ్మం జిల్లా కమిటీ తరపున కుక్కల రాములు మాదిగ కి దళిత రత్న అవార్డు వచ్చిన సందర్భంగా అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లా అధ్యక్షులు వెచ్చ వెంకటేశ్వర్లు మాదిగ సీనియర్ నాయకులు పొట్ట పింజిరా వెంకటరత్నం మాదిగ మహిళా మండలి అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి పాలే నియోజకవర్గ ఇన్చార్జి మేళ్లచెరువు నాగేశ్వరావు ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# పారిశుద్ధ్య కార్మికులకు పాదపూజ

**బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి**

**శాలువాలతో సన్మానం... కార్మికుల సేవలను కొనియాడిన నేతలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్15(మీడియా టుడే):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు బిజెపి నాయకులు కాళ్లు కడిగి పాదపూజ నిర్వహించి, శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం స్వీట్లు పంచి కార్మికుల సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు జీ.వీ.కే మనోహర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జీ.వీ.కే మనోహర్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం ఎంతో గర్వకారణమన్నారు.పట్టణ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతి గల్లీ, ప్రతి వీధిని శుభ్రంగా ఉంచడంలో వారి సేవలు అమూల్యమని పేర్కొన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వారు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం బిజెపి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జాటోత్ వెంకట్, నరేంద్ర బాబు, బలగం శ్రీధర్, దురిశెట్టి కుమార్, బండి చిన్న, వీరస్వామి, రాకేష్, ఇస్లావత్ బాలకిషోర్, జల్లరపు శ్రీను, రామారావు, నవీన్, రవీందర్, కళ్యాణ్, పెద్దిరాజు, మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి తదితరులు, కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకే కేసీఆర్ కప్ టోర్నీ

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్న - ఇల్లంతకుంట లో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ పరిశీలన**




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 15**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ నేతృత్వంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్న అన్నారు ముస్కాన్ పేట శివారులో గల సింగిరెడ్డి వీరారెడ్డి వ్యవసాయ భూమిలో బుధవారం గాలిపల్లి-ఇల్లంతకుంట గ్రామాల మధ్య జరుగుతున్న క్రికెట్ టోర్నీ ని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లు గారి రవిందర్ రెడ్డి ల తో కలిసి మూడవ రోజు టోర్నీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో క్రికెట్ ఆడాలని, ఆటల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాల పరిధీ నుంచి 14 జట్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. క్రికెట్ టోర్నీ జరుగుతున్న క్రీడామైదానం వద్ద అన్నీ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు ప్రథమ బహుమతి 50000, ద్వితీయ బహుమతి 20000లు ఇవ్వడం జరుగుతుందన్నారు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.మండల స్థాయిలో క్రికెట్ టోర్నీ పూర్తి అయ్యాక మండల స్థాయిలో గెలుపొందిన జట్టును జిల్లా స్థాయిలో జరిగే క్రికెట్ టోర్నీకి పంపడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రతి లీగ్ మ్యాచ్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారని తెలిపారు గ్రామీణ యువత ఎలాంటి ఆటంకాలు లేకుండా క్రీడా పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి 200000లు, ద్వితీయ బహుమతి 100000 ఇవ్వడం జరుగుతుందన్నారు

## ఆదర్శ గ్రామ యోజన ద్వారా గ్రామాలలో

# సమగ్ర అభివృద్ధి, వసతుల కల్పనకు చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 15, 2026:**


ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం ద్వారా గ్రామాలలో సమగ్ర అభివృద్ధి, వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో కలిసి ఎంపిక చేయబడిన 7 గ్రామాల సర్పంచ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన (పి.ఎం.-అజయ్) క్రింద అమలు చేయబడుతున్న ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (పి.ఎం.ఎ.జి.వై.) ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సమగ్ర అభివృద్ధి సాధించడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఎంపిక చేసిన గ్రామాలను "ఆదర్శ గ్రామాలు"గా అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ మండలంలోని సుందరశాల, దండేపల్లి మండలంలోని ధర్మారావుపేట, హాజీపూర్ మండలంలోని హాజీపూర్, జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రొమ్మిపూర్, కన్నెపల్లి మండలంలోని సాలిగాం, తాండూర్ మండలంలోని చౌటుపల్లి, వేమనపల్లి మండలంలోని బయ్యారం గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆదర్శ గ్రామంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు, సేవలు అందుబాటులో ఉండి, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, ప్రతి వ్యక్తి తన సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునే వాతావరణం కలిగిన గ్రామంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. అనుసూచిత జాతుల పేదరికాన్ని తగ్గించడం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం, ఆదాయ వృద్ధికి దోహదపడే కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎస్.సి. ప్రాధాన్య గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, సామాజిక-ఆర్థిక సూచికలను అభివృద్ధి చేయడం, విద్యలో ప్రవేశాలను పెంచడం, విద్యార్థులకు వసతి సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 100 శాతం నిధులతో పథకం అమలు చేయడం జరుగుతుందని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు నిధులను కేటాయించవచ్చని తెలిపారు. మొత్తం నిధులలో కొంత శాతం పరిపాలనా వ్యయాలు, శిక్షణ, సామాజిక ఆడిట్, అవగాహన కార్యక్రమాలు, మూల్యాంకనం వంటి కార్యకలాపాలకు వినియోగించబడుతుందని తెలిపారు. ఆదర్శ గ్రామ అభివృద్ధి కోసం రూపొందించే కార్యాచరణ ప్రణాళికలో గ్రామ స్థాయి కమిటీ ఏర్పాటు నుండి గ్రామ అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయడం వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఈ ప్రణాళికలో గ్రామ సభ ఆమోదంతో అభివృద్ధి పనులు చేపట్టడం, లోటుపాట్లను గుర్తించి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం, నిధుల వినియోగం, పూర్తి చేయాల్సిన పనుల సంఖ్య, తదితర అంశాలపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయంతో ఈ పథకం కొనసాగుతుందని, పరిష్కరించలేని మౌలిక అవసరాలను 'గ్యాప్ ఫిల్లింగ్' నిధుల ద్వారా తీర్చడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక చేయబడే గ్రామాలు సాధారణంగా 40 శాతం కంటే ఎక్కువ షెడ్యూల్డ్ కులముల జనాభా కలిగి ఉండాలని, కనీసం 500 జనాభా ఉండాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అవసరాల అంచనా, గృహ సర్వేలు, మౌలిక సదుపాయాల లోటుపాట్ల గుర్తింపు, కుటుంబ స్థాయి అవసరాల విశ్లేషణ ప్రక్రియల ద్వారా ప్రణాళిక రూపొందించబడుతుందని, ప్రక్రియ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రణాళిక గ్రామ సభ ఆమోదం పొందిన తరువాత జిల్లా స్థాయి కమిటీకి పంపించి ఆమోదం పొందుతుందని తెలిపారు. పథకం అమలులో భాగంగా గ్రామ స్థాయి సమన్వయ కమిటీలు, జిల్లా స్థాయి ప్రాజెక్ట్ అప్రైజల్ కమిటీలు, రాష్ట్ర స్థాయి కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామస్థాయి కమిటీ, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ పనిచేస్తూ పథకం అమలు, పర్యవేక్షణ, సమన్వయం వంటి బాధ్యతలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన ద్వారా గ్రామాలలో సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, సామాజిక సమానత్వం, జీవన ప్రమాణాల పెరుగుదల సాధించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, ఎంపిక చేయబడిన 7 గ్రామాల సర్పంచ్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలి

**ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్**

**పీ ఎస్ సి డబ్ల్యూ,( టీ యు సి ఐ)**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.**




**మణుగూరు ,ఏప్రిల్15(మీడియా టుడే):**
సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(టి యు సి ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండల తీవ్రత బాగా పెరిగిందని, ముఖ్యంగా సింగరేణి ఏరియాలలో ఎండల ప్రభావం అధికంగా ఉందని అన్నారు. ఎండల ప్రభావం వలన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ఉష్ణోగ్రతల తీవ్రత వలన కార్మికులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కావున సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల కోతకు వచ్చిన మక్క చేను దగ్ధం

**చిగురు మామిడి మండల రిపోర్టర్**

**మీడియా టుడే, ఏప్రిల్ 15 :**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగి పక్కనే ఉన్న కోతకు వచ్చిన మక్క చేనులో పడి పంట దగ్ధమైంది. రైతు బొల్లి లింగయ్య కు చెందిన ఒక ఎకరం 20 గుంటల లో వేసిన మక్క చేను అగ్నికి ఆహుతి కావడంతో రైతు బొల్లి లింగయ్య -లచ్చవ్వ రోదిస్తున్న తీరు చూసి మొత్తం నవాబుపేట గ్రామ ప్రజలు కంటతడి పెట్టుకున్నారు . చేతికి వచ్చిన పంట కళ్ళముందే బూడిదవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని వేడుకుంటున్నారు. విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు ట్రాన్స్ఫార్మర్లు సర్వీస్ చేయాలని , వైర్లు ఎప్పటికప్పుడు సరిచేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. మరోసారి గ్రామంలో ఏ రైతుకు కూడా ఇలాంటి పరిస్థితి రాకుండా నిర్లక్ష్యం వహించిన విద్యుత్ శాఖ చిగురుమామిడి మండల సిబ్బంది పై అధికారులు తగిన చర్యలు తీసుకొని నష్టపరిహారం చెల్లించేలా చూడాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**చిన్న సమస్యలకు బయటకు రిఫర్ చేయొద్దు**

**ఎమ్మెల్యే సంజీవరెడ్డి**




**నారాయణఖేడ్:**
నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రులపై ఉందని, ప్రతి చిన్న సమస్యకు రోగులను బయటకు రిఫర్ చేయకుండా స్థానికంగానే చికిత్స అందించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వైద్యులకు సూచించారు.బుధవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్, ఆసుపత్రి అధికారులతో కలిసి వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యమని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు.ఆసుపత్రిలో అవసరమైన మందుల నిల్వలు, పారిశుధ్యం, అధునాతన పరికరాల లభ్యతపై చర్చించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.పేద ప్రజలు నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తారని, డాక్టర్లు సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిధులను ఆసుపత్రి అభివృద్ధి, అత్యవసర సేవల కోసం నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలకమని పేర్కొంటూ, 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు ఈ టీకా ఇవ్వడం ద్వారా భవిష్యత్‌లో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చన్నారు. ఈ వ్యాక్సినేషన్‌పై అవగాహన పెంచి, అర్హులైన ప్రతి బాలికకు టీకా అందేలా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్, వైద్యులు, కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ఉద్యమించాలి

**అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న పాలకులు**

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి.**




**అనంతగిరి ఏప్రిల్ 15 (మీడియా టుడే)-:**
భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం దళితులు ఐక్యంగా ఉద్యమించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 135 జయంతి మంగళవారం రాత్రి అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న పాలకులు రాజ్యాంగం ద్వారా దళితులకు కల్పించబడిన రిజర్వేషన్లు తీసేసే ప్రమాదముందన్నారు. క్రిస్టియన్ మతం మారిన దళితులకు ఎస్సీ హోదా రద్దు చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్ష చేయాలన్నారు. దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు అరికట్టాలని అన్నారు. టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రయోజనాల కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడని అన్నారు. రాజ్యాంగంలో పొందు పరిచిన హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకొని ఉపయోగించుకోవాలని అన్నారు. అంబేద్కర్ అందరికి సమాన అవకాశాలు కల్పించడానీ అన్నారు. అంబేద్కర్ ఆశయాల కోసం యువత కృషి చేస్తూ కష్టపడి బాగా చదువు కోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా జీవితాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు పాడిన పాటలు, నృత్యాలు ప్రజలను బాగా ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బట్టు గోపి గ్రామ సర్పంచ్ కలకొండ లచ్చయ్య,గ్రామస్థులు పిదమర్తి బాబురావు,భరత్, లక్ష్మీ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క - సబ్‌స్టేషన్ నిర్మాణాలకు భూమిపూజ దమ్మపేటలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

**రైతులకు నాణ్యమైన విద్యుత్ లక్ష్యం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్15(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సుమారు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సబ్‌స్టేషన్ల సంఖ్య పెరగడం ద్వారా రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం ఇచ్చినట్లు పేర్కొన్నారు. గండుగులపల్లి గ్రామాన్ని సోలార్ మోడల్ గ్రామంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఆయన, రాష్ట్రవ్యాప్తంగా కోటి ఆరు లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చామని, గిరిజన నియోజకవర్గాలకు అదనంగా వెయ్యి ఇళ్లను కేటాయించినట్లు చెప్పారు.అరణ్య హక్కుల చట్టం కింద పట్టాలు పొందిన గిరిజన రైతులకు విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతాల్లో “ఇందిరా సౌర జల వికాసం” పథకం ద్వారా సోలార్ విద్యుత్, బోర్లు, వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు.పేద కుటుంబాల భద్రత కోసం రూ.5 లక్షల బీమాతో “ఇందిరమ్మ జీవిత భీమా” పథకాన్ని జూన్ 2న ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల కోసం డైట్ చార్జీలు 40 శాతం, ఇతర ఖర్చులు 200 శాతం పెంచినట్లు చెప్పారు. “యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్” నిర్మాణం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నామని, ఒక్కో పాఠశాలను సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు వివరించారు.అశ్వారావుపేటలో నిర్మించనున్న పాఠశాల భూమిపూజకు తాను స్వయంగా హాజరవుతానని, అక్కడ నూతన విద్యుత్ డివిజనల్ కార్యాలయాన్ని కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలి

**కోదాడ డీఎస్పీ ఆర్. శ్రీనివాసరెడ్డి పిలుపు**



**మునగాల ఏప్రిల్ 15 (మీడియా టుడే)-:**
యువత సమాజం ఎడల అంకితభావంతో ఉండి సామాజిక సేవలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని కొనసాగించాలని కోదాడ డిఎస్పి ఆర్.శ్రీనివాసరెడ్డి యువతకు పిలుపునిచ్చారు మంగళవారం రాత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా కొక్కిరేణి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ గార్ల విగ్రహ శంకుస్థాపన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని హాజరై వారు మాట్లాడారు ఈ సందర్భంగా జరిగిన సభకు అంబేద్కర్ యువసేన నాయకులు ములకలపల్లి కార్తీక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డి.ఎస్.పి ఆర్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక మేధావిగా ఎన్నో కష్టాలు ఎదుర్కొని కష్టపడి చదువుకొని భారత రాజ్యాంగాన్ని రచించడం అంటే ఆయన ఎంతో చదువుకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు చదివే అంబేద్కర్ను ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా విద్య ఉపయోగపడిందని వారు గుర్తు చేశారు ఈనాడు యువకులందరూ చదువుకొని మంచి విజ్ఞానవంతులులై సమాజాభివృద్ధికి పాటుపడాలని వారు సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి జి.లత స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ఏ ఎస్ డబ్ల్యూ బాణావత్ తా రావాయి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చితలపాటి చిన్న శ్రీరాములు టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల హసేన్ మునగాల మాజీ ఎంపీపీ జడ్పిటిసి ములకలపల్లి రాములు సూర్యాపేట మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి మైనార్టీ నాయకులు కాలే అహ్మద్ గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను గ్రామ సింగిల్ విండో మాజీ చైర్మన్ మెదరమట్ల వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు ఉప సర్పంచ్ నందిగామ సుశీల కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి దిరావత్ రవి మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శి పాలపాటి సుమలత, కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షులు నూక రంగయ్య, అంబేద్కర్ యూత్ నాయకులు ఇంటూరు హుస్సేన్,మిట్టగడుపుల రాజ్ కుమార్, ఇంటూరి సైదులు,నవీన్ వట్టేపు నాగార్జున, వట్టేపు అంబేద్కర్, రాంబాబు,గల్లా వెంకటేష్,ములకలపల్లి వసంత కుమార్,నందిగామ చిన్న రాములు, వట్టెపు నరేష్, నందిగామ పెద్ద రాములు,క్రాంతి కుమార్,వార్డ్ మెంబర్లు ఝాన్సీ లక్ష్మి, కామల్లదుర్గమ్మ, యువసేన నాయకులు గజవెల్లి నరేష్,రేఖ లింగయ్య,మాజీసర్పంచ్ రావులపేట వెంకన్న,ముత్యాలు, సైదులు, వట్టేపు శ్రీకాంత్, ములకలపల్లి నాగరాజు, ఒట్టేపు చిన్న సైదులు,నరేందర్ గూడెపు విజయ్ మంద శ్రీరాములు ముంత రాములు, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**పలు సూచనలు సలహాలు చేసిన ఎసిపి చక్రపాణి**

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఏప్రిల్ 15**
అరైవ్ -అలైవ్ కర్యంలో భాగంగా బుధవారం కీసర అంబేద్కర్ ప్రధాన కూడలి వద్ద జోహార్ నగర్ ఏసిపి చక్రపాణి, సిఐ ఆంజనేయులు, ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణపై సందేశాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు.



# బోరంచ నల్ల పోచమ్మ జాతర ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ఏప్రిల్ 15:**
మానూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బోరంచ గ్రామంలో జరగనున్న శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి 7 వారాల జాతరను ఘనంగా నిర్వహించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 23 నుంచి జూన్ 4 వరకు జరగనున్న జాతర ఏర్పాట్లపై ఆలయ ప్రాంగణంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున త్రాగునీరు, చలువ పందళ్లు వంటి సౌకర్యాలను సమృద్ధిగా కల్పించాలని తెలిపారు. వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని పోలీసులకు సూచించారు. పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడుతూ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. క్యూ లైన్లలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లు, పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి అత్యవసర సేవలు అందించాలని సూచించారు. భక్తుల రవాణా సౌకర్యార్థం అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు "తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో ఈ జాతరకు వస్తారు. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం మనందరి బాధ్యత" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ మహా రుద్రప్ప, కమిటీ చైర్మన్ మల్లయ్య, సర్పంచ్ బీరప్ప, ఉప సర్పంచ్ కలీల్, ఎంఆర్వో విష్ణు సాగర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

### రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ విహారయాత్రకు

### 15 లక్షల రూపాయల అందచేత - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రామచంద్రాపురం / పటాన్ చెరు ప్రతినిధి**
**మీడియా టుడే ఏప్రిల్ 15 :**
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కాశీ, అయోధ్య, ఢిల్లీ విహారయాత్రను బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విహారయాత్ర కోసం 15 లక్షల రూపాయల సొంత నిధులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో అనుభవం కలిగిన తెలిసిన పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు సూచనలు అందించాలని కోరారు. గత దశాబ్ద కాలంగా పెన్షనర్ల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు.. వారికి సొంత భవనం సైతం నిర్మించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారి కష్టసుఖాల్లో అండగా ఉంటున్నామని తెలిపారు. తమ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు పెన్షనర్లు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు రామిరెడ్డి, రాములు, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధిస్తున్నారని రైతుల ఆవేదన

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 15:**



అధికారులు మా వ్యవసాయ భూమి లాక్కునేందుకు ప్రయత్నస్తూ, మాపై కక్ష సాధింపుకు పాల్పడుతున్నారని రైతులు కుర్మ నారాయణ రెడ్డి, కుర్మ మల్లారెడ్డి, కుర్మ శ్రీనివాస్ రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. రాయికల్ ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో రైతులు మాట్లాడుతూ గతంలో మహిళా సంఘ భవనానికి 5గుంటల స్థలం విరాళంగా ఇచ్చాము. ప్రస్తుతం మాకు తెలియకుండా మా భూమిలో సర్వే చేసి బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మేము భూమి ఇవ్వమని చెప్పిన వాటర్ ట్యాంక్ కోసం భూమిని బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నార్ని, తమకు న్యాయం చేయాలని ప్రభుత్వంను కోరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజరెడ్డి మాట్లాడుతూ పేదల రైతుల వ్యవసాయ భూమిని అధికారులు బలవంతంగా లాక్కోవడం అన్యాయం అన్నారు. గతంలో బస్టాండ్, మండల పరిషత్ కార్యాలయనికి, తహసీల్దార్ కార్యాలయంకు రైతులు ఉచితంగా భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారులు రైతులను బలవంతం చేయడం అన్యాయం అన్నారు వాటర్ ట్యాంక్ వేరో చోట నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురిసేంగ వేణు, ప్రేమ్ రెడ్డి, రవి, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడి, ఉపాధ్యాయులను కాపాడుకుంటాం

### ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రుతీర్మానం



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 15:**
రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ తలారి నాగమణి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో బుధవారం సమావేశం నిర్వహించారు. బడిని, ఉపాధ్యాయులను కాపాడుకుంటామని తీర్మానించారు. డిప్యూటేషన్ వెళ్ళవద్దని సర్పంచ్, ఉపసర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కోరారు. అంకిత భావంతో పనిచేస్తున్న మీరందరు ఇక్కడే విధులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు భరోసా కల్పించారు. పాఠశాల సక్రమంగా నడిచేందుకు అందరం సహకరిస్తామని తెలిపారు. ఎస్సై సుధీర్ రావు మాట్లాడుతూ పిల్లలను మంచి మార్గంలో పెట్టె ఉపాధ్యాయులపై ఆరోపణలు చేకూడదని సూచించారు. ఉపాధ్యాయుల వల్ల వ్యవస్థ బాగుపసుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాఘవులు, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్, బుస గంగామల్లయ్య, తలారి రాజేష్, అనుమల్ల సత్యనారాయణ, పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటించాలి

### జగిత్యాల రూరల్ సిఐ సాధాకర్



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 15:**
వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించి, ప్రాణాలు కాపాడుకోవాలని జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమములో భాగంగా అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు, తల్లిదండ్రులకు, యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుండే ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. 'అతి వేగం ప్రమాదకరం' అని గుర్తిస్తూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ఎస్సై సుధీర్ రావు, ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, సర్పంచ్ ఎంబారి గౌతమి -వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, వార్డు మెంబర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందజేత

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 15:**



రాయికల్ పట్టణానికి చెందిన గోసంగి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతికి డా బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో దళిత రత్న అవార్డును అందజేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సావ కమిటీ వైస్ ఛైర్మన్ 57ఉప కులాల రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయి చరణ్, ఉపాధ్యక్షులు ఔషధం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కారి భక్తులకు దుస్తుల పంపిణీ

### ఏకాదశి సందర్భంగా సేవా కార్యక్రమం



**నారాయణఖేడ్:** పట్టణంలోని మంగల్పేట హనుమాన్ మందిర్‌లో ఏకాదశి సందర్భంగా వర్కారి భక్తులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ చేతులమీదుగా భక్తులకు దుస్తులు అందజేశారు. విటలేశ్వర ఆలయంలో సిద్ధంగా ఉంచిన దుస్తులను సాంప్రదాయబద్ధంగా వర్కారి భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరణ్ గజేంద్ర మహారాజ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ దైవచింతనలో నడవాలని, అలా చేస్తే మనశ్శాంతి కలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.ఎస్. వీరిశెట్టి, శంకర్ సెట్‌కార్, రామకృష్ణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత దినోత్సవం ఘనంగా నిర్వహణ

### విద్యార్థుల వినూత్న కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం రేపాయి




**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 15,మీడియా టుడే.**
నర్సంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈరోజు రోడ్డు భద్రత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందిస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి పట్టణంలోని ప్రధాన వీధుల్లో పర్యటించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు రోడ్డు వెంట మానవహారంగా ఏర్పడి ప్రయాణికులకు రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "హెల్మెట్ ధరించండి – ప్రాణాలను కాపాడండి", "సీట్ బెల్ట్ తప్పనిసరి", "జాగ్రత్తగా నడిపితేనే సురక్షిత ప్రయాణం" వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా, హెల్మెట్ లేకుండా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులకు విద్యార్థులు గులాబీ పువ్వులు అందజేసి హెల్మెట్ ధరించాలనే సందేశాన్ని వినూత్నంగా తెలియజేశారు. అలాగే కార్లలో ప్రయాణిస్తున్న డ్రైవర్లకు గులాబీ పువ్వులు ఇచ్చి సీట్ బెల్ట్ ధరించాలని కోరడం అక్కడి ప్రజలను ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఐ. రామకృష్ణ గారు మాట్లాడుతూ, "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ఈ అవగాహన పెంపొందిస్తే భవిష్యత్తులో ప్రమాదాలు తగ్గుతాయి" అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బిజెపి మండల నూతన కార్యవర్గం

**మీడియా టుడే న్యూస్ మానకొండూర్ ఏప్రిల్ 15**
బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశానుసారం. బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి మానకొండూర్ మండల కార్యవర్గాన్ని నియమించారు. మండల ఉపాధ్యక్షులుగా ఆరెల్లి శ్రీహరి, ఎదులాపురం అశ్విన్ తేజ, మీస రమణయ్య, పోచంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా శీలం కుమార్, భాషాబోయిన ప్రదీప్ యాదవ్ కార్యదర్శులుగా మార్క సుమతి, కోల శ్రీనివాస్, రావుల తిరుపతి, బొంపల్లి రమేష్, కోశాధికారిగా డొల్ల సతీష్ , కార్యవర్గ సభ్యులుగా 34 మందిని నియమించడం జరిగింది. మరియు యువ మోర్చా మండల అధ్యక్షులుగా కొండ్ర వరప్రసాద్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా అడప రవి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులుగా అంబటి స్వామి, మహిళా మోర్చా మండల అధ్యక్షులుగా ఆవుదరి విజయ ను నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి మాట్లాడుతూ అందరూ పార్టీ పటిష్టత కోసం కష్టపడి క్రమశిక్షణగా పని చేయాలని కోరారు .

# యువకుడి ఆత్మహత్య

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 15:**



రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన కాసుగంటి నాగరాజు(27) అనే యువకుడు తన ఇంటి బంగ్లాపై నుంచి దూకి ఆత్మ హత్యకు పాల్పడ్డాడని ఎస్సై సుధీర్ రావు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... నాగరాజు గత మూడు సంవత్సరాలుగా ఆరోగ్యం బాగులేదు. ఆసుపత్రిలో చూయించుకున్న బాగు కాక పోవడంతో డిప్రెషన్ కు లోనై మద్యంకు బానిస అయినాడు. పదే పదే ఆత్మ హత్య చేసుకుంటానని అనే వాడు... అదే క్రమంలో ఈ నెల 13రాత్రి బంగ్లాపై నుంచి కిందికి దూకడంతో తల తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందడని, గంగవ్వ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103